1
నవతెలంగాణ
మహబూబ్‌నగర్
శనివారం | ఫిబ్రవరి 8, 2025 | www.navatelangana.com

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో కమిటీలు కీలకం

- అధికారులు ఇందిరమ్మ కమిటీలను కలుపుకొని పోవాలి
- కమిటీ సభ్యులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ



నవ తెలంగాణ -జడ్చర్ల

ఇందిరమ్మ కమిటీల ఆమోదంతోనే అధికారులు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. కమిటీ సభ్యులు లేకుండా గ్రామాలలో లబ్దిదారుల గురించి విచారణ, సర్వే కార్యక్ర మాలు కూడా చేయకూడదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసే క్రమంలో కొన్ని గ్రామాల్లో అధికారులను ఇందిరమ్మ కమిటీ సభ్యులను పట్టించుకోవడం లేదనే ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విధంగా అధికారులు ఏకపక్షంగా వ్యవహరించిన ప్రాంతాల్లో కమిటీ సభ్యులు నిరసన తెలిపారని కూడా తన దృష్టికి వచ్చిందన్నారు. అయితే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంలోనూ, అనర్హులను ఏరివేయడంలోనూ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కీలకమని అనిరుధ్ రెడ్డి గుర్తు చేశారు. ఇందిరమ్మ కమిటీ సభ్యుల ప్రమేయం లేకుండా అధికారులు సిద్ధం చేసిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల జాబితాలు ఫైనల్ కాదని మరోసారి పునరుద్ఘాటించారు. అధికారులు అన్ని ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కలుపుకొని పోవాలని సూచించారు. కమిటీ సభ్యులను అధికారులు నిర్లక్ష్యం చేసే సహించేది లేదని పేర్కొన్నారు

పాఠశాలను కలెక్టర్ తనిఖీ



నవ తెలంగాణ-మహబూబ్‌నగర్

విద్యార్థులు పాఠ్యాంశాలు చదివి అవగాహన చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.శుక్రవారం మహబూబ్ నగర్ పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల న్యూటౌన్ ఎస్.ఎస్.గుట్ట ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.పాఠశాలలో విద్యార్థినీ,విద్యార్థులకు బోధన,మెనూ అంశాలపై అడిగి తెలుసుకున్నారు.పరిసరాల ను,వంట గది,స్టోర్ రూం పరిశీలించారు. వంట గది,పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పాఠశాల వెనుక ఉన్న పార్క్ నుండి పాఠశాల లోకి ప్రవేశించే దారి ని మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.తొలుత 9 వ తరగతి విద్యార్థిని,విద్యార్థులతో మాట్లాడి పాఠ్యాంశాలు బోధన, వారి లక్ష్యాలు గురించి తెలుసుకున్నారు.ఇంగ్లీష్ టెక్స్ట్‌బుక్ లో పాఠ్యాంశాలు విద్యార్థులతో పఠనం గావించారు.పఠనం తో పాటు పూర్తిగా విషయం పట్ల అవగాహన చేసుకోవాలని అన్నారు.10 వ తరగతి ఇంగ్లీష్,ఉర్దూ మీడియం తరగతి గదులను సందర్శించి విద్యార్థినీ,విద్యార్థులతో మాట్లాడారు. ప్రత్యేక తరగతులు నిర్వహణ,సాయంత్రం స్నాక్స్ గురించి,భవిష్యత్ లో జీవితం లో కెరీర్ గురించి అడిగి తెలుసుకున్నారు.

మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయండి : సీఈఓ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

గ్రామాల్లో మహిళలకు అవగాహన కలిగించి మహిళా స్వయం సహాయక సంఘాలకు బలోపేతం చేసేందుకు సిఆర్‌పి వ్యూహం రూపొందించి బలోపేతం చేయాలని రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సి.ఈ. ఓ దివ్య దేవరాజన్ అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో సంఘాల సమావేశం లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి ఆమె మాట్లాడుతూ సీఆర్పీలు, త్రిపుర, గోవా,ఇతరరాష్ట్రాల్లో మహిళలకు సంఘాల ఏర్పాటు పై శిక్షణ నిచ్చారని అన్నారు.మన రాష్ట్రం లో మన ప్రాంతంలో సీఆర్పీలు, గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతం చేసేందుకు సీఆర్పీల వ్యూహం ప్రారంభం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పాలమూరు మహా సమాఖ్య, స్తంభాద్రి మహా సమాఖ్య,ఓరుగల్లు మహా సమాఖ్య లకు చెందిన సీఆర్పీలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.సీఆర్పీలు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మహబూబ్ నగర్,గద్వాల,నారాయణ పేట, నాగర్ కర్నూల్, వికారాబాద్, జిల్లాల్లో మహిళా సంఘాల ఏర్పాటు,ప్రోత్సాహం,బలోపేతం చేయుటకు 8 రోజులు కేటాయించిన జిల్లాలో గ్రామాలకు వెళ్లి అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. స్వయం సహాయక సంఘాల లో 47 లక్షల మంది మహిళలు రాష్ట్రం లో సభ్యులుగా ఉన్నారని అన్నారు.మహిళా సంఘాల లో మహిళలు సంఘటితంగా గ్రూప్ గా ఉంటే ఏదైనా సాధించ వచ్చని అన్నారు. గ్రామాల్లో ఇంకా 20 శాతం మహిళలు సంఘాల బయట అన్నారు. నిరు పేదలు,ఒంటరి, దివ్యాంగ మహిళలు, ఎస్.సి., ఎస్.టి.,మహిళలను అందరినీ గ్రూప్ లో చేర్పించాలని అన్నారు.ఇన్సూరెన్స్ భీమా,ప్రమాద భీమాల గురించి,పొదుపు గురించి పంచ సూత్రాలు పై అవగాహన కలిగించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ సంఘాల బలోపేతం సి.ఆర్. పి వ్యూహం కార్యక్రమం మహబూబ్ నగర్ జిల్లా నుండి ప్రారంభం చేయడం సంతోషం గా ఉందని అన్నారు.తాను రాష్ట్ర పేదరిక నిర్మూలనా సంస్థ లో సిఈ.ఈఓగా,డి.ఆర్‌డి. ఏపిడిగా పనిచేశానని, పేదరిక నిర్మూలనకు కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సంఘాలలో చేరిన మహిళలు వారి కుటుంబాన్ని బాగు చేసుకొని పిల్లలను చదివించడం ,గ్రామం లో సామాజిక సమస్యలు పరిష్కరించడం మహిళలు సంఘాలలో చేరేందుకు ప్రోత్సహిస్తామన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డైరెక్టర్ నవీన్,మహబూబ్ నగర్ డిఆర్‌డి.ఓ నర్సింహులు,గద్వాల డిఆర్‌డిఓ నర్సింగరావు,వికారాబాద్ డిఆర్‌డి.ఓ శ్రీనివాస్,నారాయణ పేట డిఆర్‌డిఓ మొగిలప్ప, డిఆర్‌డిఆర్ లు,అదనపు పీడీలు, ఏపిఎంలు పాల్గొన్నారు.

'ఆస్పత్రి కార్మికులను బద్నాం చేయడం సబబు కాదు '



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

చాలీచాలని వేతనాలతో ఉద్యోగ భద్రతకు నోచుకోక దినదిన గండంగా బండెడు చాకిరి చేస్తున్న కాంట్రాక్ట్ పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ కార్మికులను బద్నాం చేసి తీరు ఎంతవరకు సబబు అని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అన్నారు. శుక్రవారం జనరల్ ఆసుపత్రి డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ సునీల్ కి కార్మికులు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకే తలమానికమైనదని ప్రతిరోజు వందలాదిమంది రోగులు,రోగుల బంధువులు వైద్య సేవల కోసం వస్తారని అన్నారు.జనరల్ ఆస్పత్రి 650 పడకల సామర్థ్యం గలదని ప్రభుత్వం ధృవీకరించిన వాస్తవంగా దాదాపు వెయ్యి పడకల వైద్య సేవల సామర్థ్యం దాటి పోతున్నదని కానీ గత ప్రభుత్వం 456 పడకల సామర్థ్యం వరకు మాత్రమే పారిశుద్ధ్య పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ సిబ్బంది ఉన్నారని అన్నారు. 2022 జూన్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఐహెచ్ ఎఫ్ఎంఎస్ టెండర్ గైడ్లైన్స్‌లో ఆసుపత్రులలో నమోదు అవుతున్న ఐపి ప్రకారం అందుకు అనుగుణంగా పారిశుద్ధ్య సిబ్బంది సంఖ్యను పెంచుకునే విధంగా వెసులుబాటు కల్పించిందని అన్నారు.పని భారంతో కార్మికులు తీవ్రమైన అనారోగ్యాల బారిన పడుతూ కార్మికుల కుటుంబాలు అస్తవ్యస్తంగా మారుతున్నాయని అన్నారు.ఈ కార్యక్ర మంలో ఆస్పత్రి బ్రాంచ్ అధ్యక్షులు బి.చెన్నయ్య, కార్మికులు యాదయ్య వీరాంజనేయులు,రాఘవేందర్, రవి,అంజి,శ్రీను,అంజిలయ్య, అంజమ్మ లక్ష్మమ్మ, చిట్టి, మల్లమ్మ పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటేలో కింగ్ షోటోకాన్ విద్యార్థికి బంగారు పతకం



నవతెలంగాణ-మహబూబ్ నగర్

విశాఖపట్నంలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న 2వ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ లో జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ కరాటేడూ ఇండియా విద్యార్థి ప్రతిభ కనబరిచినట్లు ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. శుక్రవారం జరిగిన పోటీల్లో అండర్-10 ఏళ్ల విభాగంలో జిల్లా కేంద్రంలోని అల్ నూర్ పాఠశాల విద్యార్థి హుమేరాబేగం కటా గ్రీన్ బెల్టు లో బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. మలేషియాకు చెందిన మాస్టర్ అనంతన్, శ్రీలంక మాస్టర్ పురుషోత్తం. నేపాల్ మాస్టర్ మితిలేష్ హైదరాబాద్ మాస్టర్ రవీందర్, ఆస్ట్రేలియా మాస్టర్ డానియల్, చెన్న మాస్టర్ ఉషా, ముంబాయి మాస్టర్ దేవ్ ఆనంద్ చేతులమీదుగా బంగారు పతకం. సర్టిఫికెట్ అందుకున్నట్లు తెలిపారు. పతకం సాధించిన విద్యార్థిని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కింగ్ షోటోకాన్ కరాటే ప్రతినిధులు లక్ష్మణ్, చెన్న వీరయ్య, బాలు మహేందర్ నాయక్, తిరుపతయ్యతోపాటు కాంగ్రెస్ నాయకుడు సిరాజ్ ఖాద్రీ అభినందించారు.

కొల్లాపూర్ బేనీషాన్ ..
మామిడి రైతు పరేషాన్

- మాడిపోతున్న పూత... రాలిపోతున్న కాత
- మూడింతలు పెరిగిన పెట్టుబడులు
- కౌలు రైతులకు కష్టాలు

మామిడీ అనగానే మనకు కొల్లాపూర్ బేనీషాన్ గుర్తుకు వస్తోంది. నోరూరే రుచి అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి పేరు ప్రతిష్టలు కల్గిన కొల్లాపూర్ బేనీషాన్. ఇది సాగు చేసే కౌలు రైతులు తీవ్ర నష్టాలకు గురైతున్నారు. ఈ ఏడాది అధిక వర్షాలకు ఏపుగా పూత వచ్చినా... ఉదయం సాయంకాలం వాతావరణం పొడిగా ఉండక పోవడం వల్ల పూత మాడి కాత రాలిపోతున్నది. రైతులు గతేడాది కంటే ఈసారి కౌలు ధరలు మూడు రెట్లు పెంచారు. ధరలు పెరిగి దిగుబడి తగ్గే అవకాశాలు ఉండటంతో కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.మామిడి పండ్లలోనే రారాజుగా వెలుగొందుతున్న మామిడీకి అంతర్జాతీయ ఖ్యాతి వచ్చే విధంగా మార్కెట్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని, నష్టాల నుంచి గట్టెక్కించాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.





నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి పాలమూరు జిల్లాలో మామిడి సాగు చేసే కౌలు రైతులు కష్టాలను ఎదురుకుంటున్నారు. సీజన్ మొదలయ్యి శివరాత్రి చేరువుతున్నా..కాయలు పట్టడం లేదు. వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల పూత మాడి పోతున్నది. జొన్నగింజల సైజులోనే కాయలు రాలిపోతున్నాయి. ఈసారి అధిక వర్షాలతో భూమిలో తేమ పుష్కలంగా ఉండటంతో పూత విపరీతంగా పూసింది.ఉదయం నాలుగు గంటల నుంచి తెల్లారే దాక కురుస్తున్న మంచు వల్ల పూత రాలిపోతుంది. పొగమంచు మామిడిపూతను ముంచుతోంది. పూతపట్టినా పట్టకపోయినా.. పెట్టుబడి మాత్రం తగ్గడం లేదు. లేత తోటలో పూత వికసించినా.. ముధురు తోటల్లో పూత సరిగ్గా రావడం లేదు. వచ్చినా నిల్వడం లేదు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా 1.40 లక్షల ఎకరాలలో మామిడి తోటలను సాగు చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోనే 56 వేల ఎకరాలు వనపర్తి జిల్లలో 25వేలు, గద్వాల జిల్లాలో 20 వేలు, నారాయణపేట జిల్లాలో 20, మహబూబ్‌నగర్ జిల్లాలో 20 వేల ఎకరాలు సాగు చేస్తున్నారు. మొత్తం 50 వేల మంది కౌలు రైతులు మామిడి తోటలను సాగు చేస్తున్నారు. జిల్లాలోనే అత్యధికంగా కల్వకోల్, సాతాపూర్, పెద్దకొత్తపల్లి, పెద్దకార్పాముల, పెంట్లవెల్లికి చెందిన కౌలు రైతులు ఉన్నారు. వీరంతా తోటలు ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లి మామిడి తోటలను సాగు చేస్తుంటారు. ఐదేళ్ల క్రితం నాటి ఇంకా కాతకురాని తోటలు మరో 40 వేల ఎకరాలు ఉన్నాయి. ఇవి ఐదేళ్ల తర్వాత సాగుకు వస్తాయి. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో బేనీషాన్ తోటలు అధికంగా ఉన్నాయి. ఈ ప్రాంతంలోనే 16 వేల ఎకరాల నుండి దిగుబడి వస్తోంది. ఐదు వేల మంది కౌలు రైతులు ఉన్నారు.

పరేషాన్‌లో కౌలు రైతులు

మామిడి సాగులో 90 శాతం మంది కౌలు రైతులే ఉన్నారు. వీరంతా మూడు నుండి ఐదేళ్లపాటు కౌలుకు తీసుకొని సాగు చేస్తుంటారు. ఒప్పందం చేసుకున్న ప్రకారం మొదటి ఏడాది పూర్తి కౌలు చెల్లించాల్సి ఉంటుంది. తోటలు కాయపోయినా.. పకృతి విలయానికి నష్టపోయినా భూ యజమానులకు ఏలాంటి సంబంధం లేదు. నష్టాన్ని పూర్తిగా కౌలు రైతులే భరించాల్సింది.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కౌలు రైతులు కోరుతున్నారు.

ఈ ఏడాది మామిడి పూత ఆశాజనకంగానే వచ్చింది.

ముఖ్యంగా పూతలో ఆడ ద్విలింగ అనే రెండు రకాలు ఉంటాయి. లక్ష పూత పూస్తే అందులో 100 కాయలు మాత్రమే వస్తాయి. మిగిలిన పూత వచ్చే కాయలకు మద్దతుగా ఉంటాయి. బేని షాన్ ఆధునిక తోటల్లో ఒకో చెట్టు 500 కు మించి కాయలు కాయదు.పూత విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పూత పరిశీలిస్తే ఈసారి దిగుబడులు పెరిగే అవకాశాలు ఉనయి. ముఖ్యంగా సస్యరక్షణ చర్యలు చేపట్టి తెగులు రాకుండా చూడాల్సిన బాధ్యత రైతులపై ఉంది.

జగన్ ,ఉద్యానవన శాఖ అధికారి నాగర్ కర్నూల్

అప్పులు పెరుగుతున్నాయి



బతకడం కోసం వలస వెళ్లి తెలకపల్లి గ్రామ శివారులో అప్పు ఐదు లక్షల 50 వేల రూపాయలతో మామిడి తోటను కౌలుకు తీసుకున్నాను. పోయిన సంవత్సరం నష్టపో యాను. ఈ సంవత్సరం మంచి ఆదాయం వస్తుందే మోనని ఆశాగా ఉన్నాది. ఆశానిరాశగా మారింది. కానీ 80 వేల మందులు కొట్టిన పిందెలు రాలిపోతుండై దిన దినంగా కొంతలోనన్న కొంత పిందే పడుతుందా లేదా అన్న భయం వేస్తుంది

పిట్టల పెద్ద వెంకటస్వామి ,కొల్లాపూర్

ఆరు లక్షల రూపాయలతో కౌలుకు తీసుకున్నాను



అప్పు తీసుకొని తాళ్ల నరసింహాపురం శివారులో ఆరు లక్షల రూపాయలతో మామిడి తోటను కౌలుకు తీసుకున్నాను. తొటలోనా కూలీలను పెట్టుకుని ఎరువులు వేసుకొని పతం చేసుకున్నాను. కానీ చెట్లకు పూత నిండుగా వచ్చింది. కానీ పూతను చూసి పోయాను కానీ పూత నిలబడకుండా పండై రాలిపోతుంది.

జి వెంకటయ్య, కౌలు రైతు, కొల్లాపూర్ .

కౌలు రైతులను గుర్తించి ఆదుకోవాలి

మామిడి సాగులో ఎక్కువమంది కౌలు రైతులే ఉన్నారు.ఈసారి హేమ తేమ శాతం అధికంగా ఉండడంతో పూత వచ్చిన కాత నిలబడలేదు. అయి దారేళ్లకు ఒకసారి కౌలు ఖరారు చేసుకునే రైతులు దిగుబడి వచ్చే అవకాశాలు లేకపోవడంతో అప్పుల్లో కూరుకు పోతున్నారు. మామిడి సాగులో కౌలు రైతులను గుర్తించి న్యాయం చేయాలి.

బాల్ రెడ్డి ,శ్రీనివాసులు
రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, నాగర్ కర్నూల్ జిల్లా

బడా బాబులకు బోజ్యం కేంద్ర బడ్జెట్

- 10న హైదరాబాదులో ప్రజాసంఘాల ధర్నా



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణకు ద్రోహం చేసి బడా బాబులకు బోజ్యం పెట్టినట్లుగా ఉందని ప్రజా సంఘాల నాయకులు అన్నారు.గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, రైతు సంఘం సంఘం జిల్లా సీనియర్ నాయకులు ఏ రాములు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టు ధరలను చట్టబద్ధం చేసే ఎమ్మెస్పీ చట్టం తెచ్చేది లేదని, అందుకు అవస రమైన నిధులు కేటాయించబోమని ఫిబ్రవరి 1న పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో స్పష్టం ఉందని తెలిపారు. రైతుల శ్రమను మార్కెట్ శక్తుల దోపిడీకి వదిలేసిందన్నారు.ఎరువుల సబ్సిడీలో కోత పెట్టి, ధరల పెరుగుదలకు కారణమైందన్నారు. రైతుల ఆత్మహత్యలు నివారించడానికి రుణవిమోచన చట్టం ప్రకటించలేదని ఆరోపించారు. రుణమాఫీ మాటే ఎత్తడం లేదని, రెండు లక్షల కోట్లు కేటాయించాల్సిన గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేవలం 86 వేల కోట్లు కేటాయించి, ఇవి సరిపోవు 2 లక్షల కోట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురు మూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ మాట్లాడుతూ భారతీయ భీమా రంగంలో 100శాతం ఎఫ్డిఐని ప్రకటించి విదేశీ కార్పొరేట్ శక్తుల్లో చేతుల్లోకి పెట్టేందుకు సిద్ధమైందన్నారు. దేశ ప్రజల సొమ్మును స్వాహా చేసేందుకు విదేశీ కమిటీలకు అప్పగించడం, దేశభక్తి కాదు విదేశీ భక్తి ఇది అని వారు విమర్శించారు.విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుకరిం చాలని ప్రతిపాదించడం. ఈ చర్యలు దేశ అభివృద్ధికి ఆటంకమే కాకుండా సాధారణ ప్రజల జీవితాల మీద కూడా మోయలేని భారంగా తయారవుతాయన్నారు. 12 గంటల పని విధానంపై ఇటీవల కార్పొరేట్లు పదేపదే మాట్లాడుతున్నారు.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ విద్యకు 6శాతం కేటాయింపులు చేయాలన్నారు. ఆహార సబ్సిడీ పెంచి, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును పకడ్బందీగా అమలు పరచాలన్నారు. అదేవిధంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఖయ్యూం మాట్లాడుతూ మైనార్టీలకు కేంద్ర బడ్జెట్లో మొండి చేయి చూపించారని, మైనార్టీలను అవమానపరిచే విధంగా బడ్జెట్ కేటాయింపులు జరిగాయని తెలిపారు. కార్యక్రమంలో పట్నం నాయకులు తెలుగు సత్తయ్య ,బి చంద్రకాంత్, రాజ్‌కుమార్, భరత్,రమేష్ ఉన్నారు.

బాలనగర్ గర్ల్స్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

బాలానగర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, పిల్లల మర్రి దగ్గర ఉన్న సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జయప్రదను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. బాలానగర్ మండల కేంద్రంలో ఉన్న గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థినీ ఆరాధ్య చావుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు.బాలానగర్ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్లనే విద్యార్థి చావుకు కారణం అంటూ వారు ఆరోపించారు.బాలనగర్ ప్రిన్సిపాల్‌ని పూర్తిగా సర్వీసు నుంచి రిమూవ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఆరాధ్య కుటుంబానికి. ప్రభుత్వ ఉద్యోగం తో పాటు 50 లక్షల ఎక్స్గ్రేషియా అందిం చాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలో పిల్లల మర్రి దగ్గర ఉన్న సోషల్ వెల్ఫేర్ డిగ్రీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ జయప్రద విద్యార్థులను తీవ్ర ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు.విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా విద్యార్థులను ఇష్టం వచ్చినట్టు తీడుతుందన్నారు. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం మౌలిక వసతులు కల్పించ కుండా సమస్య వచ్చినప్పుడు ప్రిన్సిపాల్ ని అడుగుతే విద్యార్థులను తిట్టడం సరైన పద్ధతి కాదని విద్యార్థి సంఘాలు అంటున్నాయి.తక్షణమే పిల్లల మర్రి దగ్గర ఉన్న డిగ్రీ గర్ల్స్ కళాశాల ప్రిన్సిపాల్ జయప్రద ను మరియు బాలనగర్ గర్ల్స్ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్‌ను తక్షణమే సర్వీస్ నుంచి పూర్తిగా రిమూవ్ చేయాలని వారు ఆరోపించారు. లేనిచో జిల్లా వ్యాప్తంగా కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి నందు, జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్, నాయకులు బన్నీ సురేష్ ,హరీష్ ,మానస తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ గిరిజనులను నాయకులుగా చేయడమే లక్ష్యం

- ఈనెల 12, 13, 14 తేదీల్లో ఉమ్మడి జిల్లా శిక్షణ
- రాష్ట్ర కాంగ్రెస్ ఆదివాసీ విభాగం, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఏఐసీసీ దేశవ్యాప్తంగా 25వేల మంది ఆదివాసీ గిరిజనులను నాయకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ ఆదివాసీ విభాగం అధ్యక్షులు,రాష్ట్ర గిరిజనాభివృద్ధి సంస్థ చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. జనవరిలో ఈనెల 5 నుంచి 11వ తేదీ వరకు నాగార్జున్ సాగర్ లో రాష్ట్రస్థాయి శిక్షణ నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మొదటగా ఈనెల 12 నుంచి 14 వరకు ఉమ్మడి జిల్లాలోని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం సోమశిలలో ఉమ్మడి జిల్లాలోని ప్రతి మండలం నుంచి ఇద్దరు ఆదివాసీ గిరిజన నాయకులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రారంభోత్సవంలో మంత్రి జూపల్లి కృష్ణరావు పాల్గొంటారని, చివరిరోజు ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు,ఇంచార్జ్ మంత్రి దామోదరం రాజనర్సింహ హాజరవుతారని తెలిపారు.. ఏఐసీసీ నాయకులు కొప్పుల రాజు, ఆలిండియా ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ శివాజీరావుమోగే ఈ మూడు రోజుల శిక్షణలో పాల్గొంటారని తెలిపారు.

కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జీ లింగం నాయక్,రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్,ఏఐసీసీ ట్రైనర్ రాహుల్ బాల్, జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ అధ్యక్షులు లింగంనాయక్. శిక్షణ ఉమ్మడి జిల్లా ఇన్చార్జీ కోట్యనాయక్, రాష్ట్ర కోఆర్డినేటర్ గణేష్ నాయక్, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తికి నాలుగు రోజుల జైలు



నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని సిద్దోటం గ్రామానికి చెందిన ఏనుగొండ వెంకటయ్య. మద్యం తాగి తన మోటార్ సైకిల్ నడుపుతుండగా నవబుపేట్ ఎస్సై విక్రమ్ డ్రంక్ అండ్ డ్రైవ్ నవపేట్ అంబేద్కర్ చౌరస్తాలో తనిఖీలు చేస్తుండగా పట్టుకున్నారు. మద్యం తాగి ఏనుగొండ వెంకటయ్య దొరికినాడని పిచ్చకుంట్ల వెంకటేష్ను శుక్రవారం ఎస్సై విక్రం ఆదేశాల మేరకు రాజు గౌడు కోర్టు డ్యూటీ ఆఫీసర్,మహబూబ్‌నగర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఆర్ శశిధర్ ముందు ప్రవేశపెట్టగా మూడు రోజుల జైలు శిక్ష 5000/- రూపాయల జరిమానా విధించగా రూ.ఐదు వేల జరిమానా కట్టనందున మరొక రోజు శిక్ష విధించి మొత్తం నాలుగు రోజులు ఏనుగొండ వెంకటయ్య కు జైలు శిక్ష విధించినారని ఎస్సై తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు



నవతెలంగాణ- మిడ్జిల్

ప్రభుత్వ నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఎస్సై శివ నాగేశ్వరరావు నాయుడు తెలిపారు. శుక్రవారం మండలం లోని దుందిబి వాగు నుండి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారని సమాచార రావడంతో పోలీసులు ఇసుకను తరలిస్తున్న ట్రాక్టరును పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. రాత్రి వేళలో దుందిబీ వాగు నుంచి ఇసుకను తరలిస్తే ఎంతటి వారనైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు.చట్టం తన పని తాను చేసుకోబోతుందని చెప్పారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న చించోడ్ అభిమాన్యు రెడ్డి

నవతెలంగాణ- రాజపూర్

రాజపూర్ మండలము కుత్నెపల్లి గ్రామపంచాయతీలోని బోడగుట్ట తండాలో కీ "శే, అంగోత్ ఖంధర్ నాయక్ కుమారుడు భానుప్రసాద్ వివాహ వేడుకల్లో బిఆర్ ఎస్ పార్టీ యూవ నేత చించోడ్ అభిమాన్యు రెడ్డి పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సేవ్య నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు, యూవసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శనివారం | ఫిబ్రవరి 08. 2025 | www.navatelangana.com

ప్లాస్టిక్ నిషేధానికి అందరూ సహకరించాలి

నవతెలంగాణ - ఆత్మకూర్



ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం మున్సిపల్ ప్రత్యేక అధికారి జిల్లా అడిషనల్ కలెక్టర్ సూచన మేరకు పట్టణం లోని వివిధ ప్లాస్టిక్ అమ్మకాల షాపులను మున్సిపల్ కమిషనర్ శశిధర్ పరిశీలించారు.ఈ సందర్భంగా 20 కేజీల లోపు గల ప్లాస్టిక్ కవర్లు అమ్మేవారిని గుర్తించి రెండువేల పెనాల్టీ వేశారు.ప్లాస్టిక్ నిషేధానికి అందరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శశిధర్ కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ ప్రియాంకకు సమ్మెకు అనుమతి ఇవ్వాలని వినతి



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆసుపత్రి కార్మికులు,శానిటేషన్, పేషంట్ కేర్ ,సెక్యూరిటీ అండ్ సూపర్వైజర్స్ పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు అండ్ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మెకు పిలుపు నిచ్చారు. సమ్మెకు సంబంధించి అనుమతి ఇవ్వాలని డాక్టర్ ప్రియాంకకు వినతి పత్రం అందజేశారు. తమకు ఆరు నెలల నుంచి వేతనాలు చెల్లించడం లేద`న్నారు. రెండు మూడు రోజుల్లో వేతనాలు చెల్లించాలని లేకుంటే కార్మికులు పని బంద్ చేసి సమ్మెలో పాల్గొనడం జరుగుతుందని విజ్ఞప్తి చేశారు.

ప్రేరణ తరగతులకు వెళ్లిన విద్యార్థులు

నవతెలంగాణ - వీపనగండ్ల



నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు కొల్లాపూర్లో ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ ప్రేరణ తరగతులకు వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు కల్వరాళ్ల, తూముకుంట, సంగినేనిపల్లి, గోవర్ధనగిరి పలు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వాహనాలలో తరలి వెళ్లారు.పది తరగతి విద్యార్థులు పరీక్ష ఏ విధంగా రాయాలి, పరీక్షల సమయంలో నిద్ర ఎలా ఉండాలి తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు ఏ విధంగా సహక రించాలని,విద్యార్థుల్లో ఉన్న భయాన్ని పోగొట్టి నైపుణ్యంగా ఎలా రాయడం, చదివే పద్ధతిని విద్యార్థు అవగాహన కల్పించారు. కల్వరాల మంచి 28 విద్యార్థులు తరలి వెళ్లారు వాహనాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ వర్ధన్ చారి జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థుల వెంట ఉపాధ్యాయులు మధుసూదన్ గుప్తా బక్కన్న కళావతమ్మ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసులు కళావతమ్మ జితేందర్, బక్కన్న మధుసూదన్, గుప్త విద్యా అభిమానులు వెంకటరాజయ్య రమేష్ గౌడ్, ఆంజనేయులు, అఖిల్, రాముడు స్వామి డ్రైవర్ శ్రీను పాల్గొన్నారు

ఆస్పత్రి కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యే స్పందన

నవతెలంగాణ - ఆత్మకూరు.

ఆత్మకూరు పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు తొమ్మిది నెలలుగా వేతనాలు చెల్లించ కపో వడంతో గత మూడు రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు.శుక్రవారం ఈ సమ్మె మూడో రోజుకు చేరింది. ఈ సంద`ర్భంగా మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అదే దారిలో పోవు సందర్భంలో ఆసుపత్రి కార్మికులు తమ సమస్యలు వినాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా, వెంబడే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత ఏజెన్సీ వెంకటయ్య దగ్గర నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడారు. వీరికి వేతనాలు చెల్లించాలన్నారు. వేతన బకాయిలు పత్రాలు తన సమర్పించాలని కోరారు. అందుకు ఆసుపత్రి కార్మికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలి: మాజీ జెడ్పీటీసీ



నవతెలంగాణ - మదనాపురం

క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్ అన్నారు.ఇటీవల రాచాల గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంటులో అత్యుత్తమ ప్రతిభను కనపరచి మదనాపురం పట్టణానికి చెందిన యువకులు బహుమతిని గెలుపొందారు.మండల కేంద్రం గ్రంథాలయ ఆవరణలో గురువారం విజేతలుగా నిలిచిన యువకులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. మదనాపురంకి మంచి పేరు తీసుకువచ్చిన వాలీబాల్ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించి మరెన్నో పథకాలతో మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, మదనాపురం బిఆర్ఎస్ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ,మార్కెట్ మాజీడైరెక్టర్ దేశి వెంకటేష్, లైబ్రరీయన్ లక్ష్మయ్య, నాయకులు శ్రీనివాసులు,మనోజ్ కుమార్,వెంకట్ రాములు,యాదగిరి, కావలి కిట్టు గ్రామ యువకులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



నవతెలంగాణ - వీపనగండ్ల

కొల్లాపూర్ పట్టణంలో వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల పలు గ్రామాలకు మంజూరైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను తాసిల్దార్ వరలక్ష్మి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్ మండల సీనియర్ నాయకులు బొల్లారం సుదర్శన్ రెడ్డి, చక్ర వెంకటేష్, వెంకట రాజయ్య రమేష్ గౌడ్, పంపిణీ చేశారు

ప్రమాదవశాత్తు చార్జింగ్ బైక్ దగ్ధం

- బ్యాటరీ బ్లాస్టేనన్న వాహన యజమాని

నవతెలంగాణ - మదనాపురం



మదనాపురం మండల కేంద్రంలో ఎడి ఎంఎస్ ద్విచక్ర వాహన బ్యాటరీ బ్లాస్టింగ్ అవడంతో ప్రమాదవ శాత్తు దగ్ధమైన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మదనాపురం కు చెందిన ఎర్రన్న తన సొంత బైక్ అయినటువంటి ఏడిఎంఎస్ 2024 సంవత్స రంలో తీసుకున్నట్లు వివరించారు.గురువారం ఇంటిదగ్గర బైకు చార్జింగ్ పెట్టిన కొద్దిసేపటికి ప్రమాదవశాత్తు దగ్ధమైందన్నారు.వెంటనే ఫైర్ ఇంజన్ అక్కడికి చేరుకొని మంటలను ఆర్పినట్లు వెల్లడించారు.అతి తక్కువ సమయంలో దగ్ధమైన ద్విచక్ర వాహనం వివరాలను సంబంధిత షోరూం అధికారులు పత్రాలను పరిశీలించి రిపోర్టు తీసుకున్నట్లు సూచించారు.బైకుకు చార్జింగ్ పెట్టిన కొద్దిసేపటి తర్వాత బ్లాస్టింగ్ కావడం చాలా దురదృష్టమని, ఆతరువాత ఇల్లు కూడా అంటుందని బాధితుడు వాపోయారు.అందుకు చార్జింగ్ బ్యాటరీ బ్లాస్ట్ కావడమే ప్రధాన కారణమైనట్లు వాన యజమాని ఎర్రన్న తెలిపారు.

వ్యవసాయ అధికారుల సమస్యలను పరిష్కరించాలి

నవ తెలంగాణ - మదనాపురం



డిజిటల్ క్రాప్ సర్వేలో వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కొత్తకోట, మదనాపురం,ఆత్మకూర్,అమరచింత మండలాల ఏఈవోలు సహాయ వ్యవసాయ సంచాలకులు దామోదర్ కి వినతి పత్రం శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా ఏఈవోలు మాట్లాడుతూ... ప్రభుత్వం కేటా యించిన ట్యాబుల కాలం చెల్లడంతో వ్యక్తిగత ఫోన్ల ద్వారా యా పులను ఇన్స్టాల్ చేసుకుని సర్వే చేస్తున్నామన్నారు.వాటి వల్ల వ్యక్తిగత సమాచారాన్ని తిరస్కరించే అవకాశం ఉందని,పలు నోటిఫికేషన్లు వస్తున్నాయని వివరించారు. ప్రముఖంగా మహిళా ఏఈవోలు ఒంటరిగా మారుమూల,నిర్మానుష్య ప్రాంతాలకు భద్రత లేకుండా వెళ్తున్నట్లు గుర్తు చేశారు.సహాయకులను నియమించాలని వెల్లడించారు.ఉన్నత అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు పరిష్కరించి సరైన మార్గాన్ని చూపాలని వారు కోరారు.

ప్రైవేట్ ఆస్పత్రి లో అవినీతిని అరికట్టాలి

- సీపీఐ(ఎం) నాయకులు
- సీపీఐ(ఎం) టౌన్ కమిటీ ఆధ్వర్యంలో డీఎంహెచ్వో కు వినతి

నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని కొన్ని ప్రైవేటు హాస్పిటల్లో చోటు చేసుకుంటున్న అవినీతిని ప్రభుత్వ అధికారులు అరికట్టాలని సీపీఐ(ఎం) వనపర్తి టౌన్ కార్యదర్శి పరమేశ్వర చారి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు డిఎంహెచ్ ఓ శ్రీనివాస్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధానంగా వనపర్తి ప్రభుత్వ హాస్పిటల్లో గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ సెంటర్ ఉన్న డాక్టర్ లేక స్కానింగ్ కోసం ప్రైవేటు హాస్పటల్ వారి దగ్గర అధిక ధరలకు స్కానింగ్ తీయించుకోవాల్సి వస్తుందన్నారు. గర్భిణీలు ఉదయం 6 గంటల నుండి స్కానింగ్ సెంటర్ దగ్గర క్యూలో ఉంటూ ఇబ్బందులు పడుతూ స్కానింగ్ తీసుకోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే ప్రభుత్వ హాస్పిటల్లో గర్భిణీలకు స్కానింగ్ తీయించే విధంగా డాక్టర్ని ఏర్పాటు చేయాలన్నారు. కొందరు డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీలు చేస్తూ ప్రైవేటు హాస్పిటల్ నడుపుతూ ఉదయం నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓపి రెండు వందల రూపాయలు సాయంత్రం 7 గంటల నుండి 300 రూపాయలు ఓపి తీసుకుంటూ హాస్పిటల్ కి వచ్చే గర్భిణీలకు స్కానింగ్ ల పేరుతో మెడిసిన్ పేరుతో అధిక దోపిడి చేస్తున్నారన్నారు. కొన్ని హాస్పిటల్లో గర్భిణీలకు నెలలు నిండకముందుకే సిజేరియన్లు చేస్తూ దోపిడీ చేస్తున్నారన్నారు. పేషెంట్లకు రాసే మందులు వీరు ఏర్పాటు చేసిన మెడికల్ షాపులలో ఎమ్మార్పీ ధరలు కే అమ్ముతున్నారన్నారు. బయట ఉన్న మెడికల్ షాపులలో ఇదే మెడిసిన్ తీసుకుంటే 20 నుంచి 30 శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నారన్నారు. హాస్పిటల్స్ వద్ద మెడికల్ షాపుల్లో డిస్కౌంట్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మేము రాసిన మందులు మా మెడికల్ షాపులో మాత్రమే తీసుకోవాలని చెప్తున్నారన్నారు. మామూలు జనాలకు నష్టం కలిగించే విధంగా ఉన్న కొన్ని ప్రైవేటు హాస్పిటల్ పైన చర్యలు



తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలు చేసే విధంగా చూడాలని డిఎంహెచ్ ఓకు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) టౌన్ కమిటీ సభ్యులు, జి, బాలస్వామి, జి ,గట్టయ్య ,ఎల్, బిసన్న, రాబర్ట్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖాజ కుత్బుద్ధిన్ సేవలు చిరస్మనీయం



నవతెలంగాణ - వనపర్తి

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వ్యవస్థాపకులు మాజీ చైర్మన్ స్వర్గీయ ఖాజ కుత్బుద్దిన్ సేవలు చిరస్మరణీయమని డి ఎం హెచ్ ఓ శ్రీనివాసులు అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సెంటర్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వ్యవస్థాపకులు మాజీ చైర్మన్ స్వర్గీయ ఖాజ కుత్బుద్దిన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా చైర్మన్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఏ శ్రీనివాసులు, రీజినల్ మెడికల్ ఆఫీసర్ శివ ప్రసాద్ లు ఖాజ కుత్బుద్దిన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారని తెలిపారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా చైర్మన్ డాక్టర్ ఏ శ్రీనివాసులు మాట్లాడుతూ ఖాజ కుత్బుద్దిన్ సేవలు ప్రశంసనీయం అని, ఆయన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా వనపర్తి జిల్లా ప్రజలకు విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ఆర్. ఏం. ఓ డాక్టర్ శివ ప్రసాద్ మాట్లాడుతూ కరోనా సమయంలో రక్తదాన శిబిరాలతో పాటు అవసరం ఉన్న వారికి ఆక్సిజన్ కాంసెంట్రేటర్లు సమకూర్చి ఎంతో మందికి స్వస్థత చేకూరెందుకు సహకరించారన్నారు. వారి ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని రక్తదానం చేసిన రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ ఆర్. రాజేందర్ కుమార్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ఎస్.కే ముహమ్మద్, వహీద్ రెడ్ క్రాస్ సిబ్బంది వసీం, గోవిందు ఏం. డి పాషను ప్రత్యేకంగా అభినందించారు.ఖాజ కుత్బుద్దిన్కు వారి అభిమా నులుగా గొప్ప నివాళి ఈ రక్తదాన శిబిరమన్నారు.వారి ఆశయాలు నెరవేర్చ డానికి ఎల్లప్పుడూ పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్.ఏం. ఓ శివ ప్రసాద్, రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ ఎం. డి అమర్, కలామ్ పాష, జిల్లా కోఆర్డినేటర్ ఆర్. రాజేందర్ కుమార్, రెడ్ క్రాస్ సభ్యులు వసీం, గోవిందు, పాష, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మెహమ్మద్, వహీద్, తిరుపతయ్య లక్ష్మీ పతి, కార్తీక్, జే. లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో విధ్వంసానికి గురవుతున్న విద్యారంగం :ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - పెబ్బేరు

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పెబ్బేరు మండల మహాసభను మండల కేంద్రంలోని స్వర్ణ భారతి కళాశాలలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ మహాసభకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని, విద్యరంగంపై ప్రభుత్వ శ్రద్ధ పెట్టాలని అన్నారు.విద్యాకమిషన్ ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల లో ఫీజులను పెంచాలని చేసిన నిర్ణయం పునారాలోచన చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ప్రభుత్వం విద్యాభివృధికి రానున్న రాష్ట్ర బడ్జెట్లో మరిన్ని నిధులు కేటాయించి, సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశం,రాష్ట్రంలో అనేక సవాళ్లు విద్యారంగం ఏదుర్కోంటుందని తెలిపారు.కేంద్రం ఉన్నత విద్యలో తీసుకుని రావాలని అనుకుంటున్న యూజీసీ మార్గదర్శకాలు తక్షణమే



ఎస్ఎఫ్ఐ మహాసభలో నాయకులు

ఉపసం హరణ చేయాలి.ఇప్పటికే కేంద్ర బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయించి విద్య ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ కోసం బాటలు వేసింది. బీజేపీ పాలనలో మరింత విధ్వంసానికి విద్యారంగం గురవుతుంది.బిజెపి విద్యావ్యతిరేక సంస్కరణలపై విద్యార్థులు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ మహాసభలో మండల అధ్యక్షులు లక్ష్మణ్,ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్,కేశవర్ధన్, జ్యోతి ,నవ్యస్పందన, శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం పట్టణ పెద్దమ్మ గుడి ఆలయ పునర్నిర్మాణం భూమి పూజలో మొత్తం ఎమ్మెల్యే డాక్టర్ శ్రీహరి హాజరై మాట్లాడుతూ.. ఆల యాన్ని అందరు సహకారంతో సంవత్సరం కాల పరిమితులు నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచి ంచారు. ఆత్మకూరు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.ఆత్మకూరు ప్రజలు తలపెట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగాలని కోరారు ఆత్మకూరు పట్టణ ప్రగతి ,ఆధ్యాత్మికకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో



మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవి కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రాజు, వెంకట నరసింహారావు, ఎంవి రామన్ పాఠశాల అధినేత శ్రీధర్ గౌడ్, మాజి కౌన్సిలర్ అశ్విని కుమార్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే.

ఆత్మకూరు పట్టణంలోని రెండవ అంగన్వాడి కేంద్రాన్ని మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ శ్రీహరి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మంచి విద్య బుద్ధులు నేర్పించాలని, మంచి పౌష్టికాహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, సూపర్వైజర్ నర్మద, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి

- కడుకుంట్ల పీహెచ్సీ డాక్టర్ రాచాల రష్మిక రెడ్డి



నవతెలంగాణ - వనపర్తి

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాచాల రష్మిక రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బిసి బాలుర కళాశాల వసతి గృహం, ఎ ,బి వసతి గృహాలలో విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణం మార్పుల వలన కొన్ని సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలన్నారు. భోజనానికి ముందు భోజనం తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవాలని చెప్పారు వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు జ్వరం సంబంధిత లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తే మెరుగైన చికిత్స అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు ఎస్. ఆంజనేయులు, నరేందర్ రెడ్డి, వసతి గృహ సిబ్బంది వైద్య సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ పొలిటికల్ జెఏసీ ఆత్మకూర్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - ఆత్మకూరు

బీసీ పొలిటికల్ జెఏసీ ఆత్మకూరు మండల అధ్యక్షునిగా అరేపల్లి గ్రామానికి చెందిన తెలుగు సురేందర్ని, మండల ప్రధాన కార్యదర్శిగా పిన్నంచర్ల గ్రామానికి చెందిన అక్కల మల్లేష్ గౌడ్ని రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారు నియమించారు.ఈమేరకు శుక్రవారం ఆత్మకూరు ఆర్ & బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతామన్నారు.త్వరలో అన్ని గ్రామ కమిటీలు వేసి రాబోవు పంచాయతీ మరియు స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు.మాపై నమ్మకముంచి మండల బాధ్యతలు అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసీ వనపర్తి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్, మాజీ ఎంపీపీ అక్కల మహదేవన్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జాకీర్, వహీద్, ఆర్టీఐ విభాగం అధ్యక్షులు గుర్రం రాఘవేందర్, వనపర్తి జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, తాటిపాముల మండల అధ్యక్షులు నాగరాజు యాదవ్, దేవర శివ, గౌతమ్ శంకర్, మ్యాదరి రాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



చలో ఢిల్లీకి తరలిన వికలాంగులు



నవతెలంగాణ- వీపనగండ్ల

కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ 5000 వేలకు పెంచాలని ప్రతి వికలాంగు నీకి ,అంత్యోదయ రేషన్ కార్డ్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10న చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా నుండి వికలాంగులు భారీగా ఢిల్లీకి తరలి వెళ్లడం జరిగిందని ఎన్ పీఆర్డీ వనపర్తి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రభు స్వామి, నరసింహ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్పీఆర్డీ రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు వెంకట్, అడివయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ వి వెంకట్, జర్కుని రాజు భుజంగారెడ్డి హైదరాబాదులో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వికలాంగుల సమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెందాయని బడ్జెట్లో వికలాంగులకు నిధులు కేటాయింపుల్లో కోత విధించడం జరిగిందన్నారు. ఐదు శాతం నిధులు కేటాయించాలని , ఉపాధి పథకంలో జాబ్ కార్డ్ ఇచ్చి 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం చలో ఢిల్లీకి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగులు హైదరాబాదుకు వచ్చి ఇక్కడి నుంచి రైల్లో ఢిల్లీకి బయలుదేరడం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పీఆర్ మధుబాబు భాగ్యలక్ష్మి, వసంత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పెబ్బేరు మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీ నూతన కమిషనర్గా బాధ్య తలు చేపట్టిన అశోక్రెడ్డి శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని వనపర్తి లోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యేను మాట్లాడుతూ పెబ్బేరు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

మృతురాలి కుటుంబంకు మేఘన్న ఆర్థిక సహాయం



నవతెలంగాణ - పెబ్బేర్

పెబ్బేరు పట్టణం అంబేద్కర్ కాలనీ రెండొవ వార్డుకు చెందిన M. పుష్పమ్మ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆర్థిక సహాయం చేయవలసిందిగా కాంగ్రెస్ నాయ కులను అదేశించారు.మృతురాలి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ మహిళా నాయకురాలు 2వ వార్డ్ కౌన్సిలర్ మంద అక్కమ్మ 5000/- రూపాయల ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఇ కార్యక్రమంలో 2వ వార్డ్ కౌన్సిలర్ మంద అక్కమ్మ అంబేద్కర్ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
శనివారం | ఫిబ్రవరి 08, 2025 | www.navatelangana.com



'రైతు వ్యతిరేక బడ్జెట్‌ను సవరించాలి'

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఈనెల 3న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు కార్మిక కూలి ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను సవరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం కొల్లాపూర్ క్రాస్ రోడ్‌లో రైతు సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పెట్టిన బడ్జెట్, ప్రజలకు అనుకూలంగా లేదని దేశ అభివృద్ధి కాకుండా దేశ తిరోగమనంకు అద్దం పట్టేలా ఉందని వెంటనే బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగానికి గత సంవత్సరం కన్నా ప్రస్తుతం పదివేల కోట్లు రూపాయలు తగ్గించారని యూరియాపై ఇస్తున్న సబ్సిడీని తగ్గించారని, కాంప్లెక్స్ ఎరువులపై కూడా సబ్సిడీ తగ్గించారని, ఎరుల సబ్సిడీ తగ్గించడం వలన భారతదేశ రైతాంగానికి భారమై వ్యవసాయ రంగం దెబ్బతింటుందని ఆయన విమర్శించారు. అన్ని రంగాలకు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు సుల్తాన్, అంజి, నవీన్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-అచ్చంపేట

అంబేద్కర్ ప్రజా భవన్ క్యాంప్ ఆఫీసులో శుక్రవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటు పడుతుందన్నారు. లక్షల ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించు కోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు. ప్రజా పాలనలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ నరసయ్య యాదవ్, కాశన్న యాదవ్, కౌన్సిలర్ గౌరీ శంకర్, నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు ఉన్నారు.

బొడ్రాయి పున: ప్రతిష్ట



నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలోని బొడ్రాయి పున ప్రతి ష్ఠ, గ్రామ పోచమ్మ నూతన దేవాలయం నిర్మాణ భూమి పూజ కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ డాక్టర్ అనురాధ దంపతులు పాల్గొన్నారు బొడ్రాయి ప్రతిష్ఠాపన భూమి పూజ, శంకుస్థాపన భక్తిశ్రద్ధలతో చేశారు. నాణ్యతగా అనుకున్న సమయానికి, బొడ్రాయి, పోచమ్మ గుడి పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

జీడిపల్లి హజ్రత్ ఖాజాబందె నవాబ్ ఉర్సు

- హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



నవతెలంగాణ-కల్వకుర్తి

మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉర్సులో టాస్క్, సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. హజ్రత్ ఖాజాబందే నవాబ్ ఉర్సు జాతరకు హాజరై దర్గా వద్ద పూజలో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్, మండల అధ్యక్షులు బాలరాజు, స్థానిక నాయకులు అంజి, కిష్టారెడ్డి, రమేష్ గౌడ్, కె.రఘు, దండిగయ్య, శ్రీశైలం, కెంచే శ్రీశైలం, రాములు, యాదయ్య, యాదిరెడ్డి, గణేష్ చారి, భాస్కర్, వెంకటయ్య, ఐక్యత ఫౌండేషన్ నాయకులు పాల్గొన్నారు.

జీడిపల్లి దర్గా వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కల్వకుర్తి

మండలంలోని జీడిపల్లి దర్గా వద్ద స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. హజ్రత్ కాజా బందే నవాజ్ ఉర్స్, గంధం కార్యక్రమం సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి ఆయన దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట తెలంగాణ పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మాజీ జడ్పీటీసీ అశోక్ రెడ్డి, సంజీవ్ యాదవ్, సంతు యాదవ్, పడకంటి వెంకటేష్, సురేష్ ఉన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ



నవతెలంగాణ-కొల్లాపూర్

ఆర్థిక అవరోధాలు ఉన్నా ప్రతి ఇంటా సౌభాగ్యాన్ని నింపాలనే మహాసంకల్పంతో రూపొందించిన అభయహస్తం హామీలన్నీ తూ.చ తప్పకుండా అమలు చేస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో కొల్లాపూర్, వీపనగండ్ల, కోడేరు, పెంట్లవెల్లి మండలాలకు చెందిన 250 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ సీయం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ప్రతీ పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రూ.2లక్షల లోపు రైతు రుణాల మాఫీ, రైతు భరోసా, సన్నాలకు క్వింటాలుకు రూ.500 బోనస్, రూ.5 లక్షల నుంచి రూ.10లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం పరిమితి పెంపు, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అర్హులైన ప్రతి ఒకరు ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులు ఒత్తిడిని జయించాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్
- ఆత్మ విశ్వాసం పెంపొందించుకోవాలి
- అపజయాలకు కృంగిపోవద్దు
- విజయం సాధించే వరకు విశ్రమించకూడదు



నవతెలంగాణ-కొల్లాపూర్

విద్యార్థులు ఒత్తిడిని జయించి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం కొల్లాపూర్ నియోజకవర్గంలోని విద్యార్థులకు, యువతలో ప్రేరణ ఇవ్వడానికి ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసం, పెంపొందించడానికి రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలోని మినీ స్టేడియంలో భారీగా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో నేర్చుకున్న విషయాలను సరైన విధంగా రాయలేకపోవడం ఒక ప్రధాన సమస్యగా మారింది. దీని కారణంగా వారు మానసికంగా ఒత్తిడికి లోనవుతూ, కొన్నిసార్లు ఆత్మవిశ్వాసం కోల్పోయి తప్పుదారుల్లో వెళ్తూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, జీవితంలో ప్రతి ఒక్కరికి అపజయం ఎదురవుతుందని, దాంతో కృంగిపోవద్దని తిరిగి దానిపై పోరాడాలని విజయం సాధించేవరకు కష్టపడాలని విద్యార్థులకు సూచిస్తూ ప్రణాళిక బద్ధంగా చదువుకొని పరీక్షలు మంచిగా రాసి ఉత్తీర్ణత సాధించాలని పిలుపునిచ్చారు. జీవితంలో ప్రతి ఒక్కరికీ అపజయం సహజం. దానిని ఓటమిగా భావించకుండా, మరింత కృషి చేసి విజయాన్ని సాధించే దిశగా ప్రయత్నించాలన్నారు. పరీక్షల్లో ప్రణాళికాబద్ధంగా సిద్ధం అయితే ఉత్తీర్ణత సాధించడం సులభమవుతుందని, తగిన సమయపాలన, సక్రమమైన ప్రాక్టీస్ ద్వారా ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అవ్వడంతో జీవితాన్ని కోల్పోయామనే భావనకు లోనవుతున్నారని, ఇది సరైన దృక్పథం కాదని, ఐఏఎస్, ఐపీఎస్ లాంటి ఉన్నతస్థాయికి చేరినవారూ ఏదో ఒక దశలో అపజయాన్ని ఎదుర్కొన్న వారేనని అపజయం అనేది విజయానికి మొదటి మెట్టుగా భావించి, మరింత పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థి తనలో తను ప్రేరణ రగిలించుకుంటూ నిరంతర జ్ఞాన సముపార్జన చేస్తూ ఉండాలని తద్వారా పరీక్షల్లో చాలా సులభంగా సమస్యలను వివరించగలుగుతామని తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసం పెంపొందించుకుంటూ తనని తాను నమ్ముకోవడం ముఖ్యమని సూచించారు. విద్యార్థులందరూ ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తేవాలని జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో రమేష్ కుమార్, డీఐఓ వెంకట రమణ, ఆర్డీవో బన్సీలాల్, తహసీల్దార్ విష్ణువర్ధన్ రావు వివిధ పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా 10న ప్రజాసంఘాల ధర్నా

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు





నవతెలంగాణ-కల్వకుర్తి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 50లక్షల కోట్లు బడ్జెట్ బడా బాబులకు కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి ఉపయోగపడుతుందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు అన్నారు. కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10న ధర్నా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కల్వకుర్తిలో శుక్రవారం సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయ కార్మికులు, రైతులు కార్మికులు పేద మధ్యతరగతి వర్గాలకు నష్టం కలిగించేదిగా ఉన్నదని అందుకే హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే బడ్జెట్ వ్యతిరేక మహాధర్నాను అన్ని ప్రజా సంఘాలు పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని శుక్రవారం కల్వకుర్తి సీఐటీయూ కార్యాలయంలో జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా నాయకులు కిషోర్, సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రాజు, తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా కన్వీనర్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని ప్రాధాన్యత గల ప్రజా రంగాలను సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్‌ను నిరసిస్తూ ఫిబ్రవరి 10న ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో హైదరాబాద్ ఇందిరాపార్క్ మహాధర్నాలో నాగర్ కర్నూల్ జిల్లాలోని కార్మిక వర్గం రైతులు వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, యువకులు, మహిళలు, సామాజిక సంఘాల ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం కొల్లాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంఘం కొల్లాపూర్ మండల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు మాజీ సర్పంచ్ చెంచు వెంకటస్వామి, గట్టు నాయక్, నరసింహ నాయక్, మహేష్, చంటి, నరసింహ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చారగొండ నిర్వాసితులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అంజనేయులు



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

చారకొండ మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. నిర్వాసితులను ఆదుకోవాలని కోరుతూ ఆర్డీఓ శ్రీను నాయక్‌కు శుక్రవారం సీపీఐ(ఎం) నాయకులు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో రోడ్డు వైండింగ్ పేరుతో అక్కడ అనేక సంవత్సరాలుగా ఇల్లు కట్టుకొని జీవిస్తున్న పేదల ఇళ్ళను వారికి నోటీసు లేకుండా కూలగొట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. నిరుపేదలైన ఆ బాధితులకు వెంటనే నిర్వాసిత కేంద్రాన్ని ఏర్పాటు చేసి తాత్కాలిక ఉపశమనం కలిగించాలన్నారు. దీనితోపాటు 2013 చట్టం ప్రకారం ఇల్లు కోల్పోయిన వాళ్ళందరికీ 150 గజాల స్థలం కేటాయించి ఇల్లు పక్కా ఇల్లు కట్టి ఇవ్వాలని, లేని పక్షంలో ఇళ్లస్థలంతోపాటు 50 లక్షల రూపాయలు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వమే తక్షణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ ఉండడానికి ఇల్లు కట్టుకోవడానికి బట్ట ఇవ్వాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని, కానీ ఉన్న ఇల్లు కూల్ చేసి దిక్కు లేని వారిగా చేసిందని, వారికి సరియైన న్యాయం జరిగే వరకు బాధితులు వెంబడి ఎర్రజెండా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఏపీ మల్లయ్య, సి.ఆంజనేయులు, బాలస్వామి, బాల్ రెడ్డి, కిషోర్, చెన్నయ్య, ప్రజానాట్య మండలి జగన్, నిర్వాసితులైన నల్ల కిరణ్, గ్యార రాజు, కవిత, లింగమయ్య, లాలమ్మ, శివాని నిర్వాసితులు పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలపై అవగాహన



నవతెలంగాణ-బల్మూరు

ఈనెల 10న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలపై స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బందికి డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ తారా సింగ్ అవగాహన తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఫిబ్రవరి 10న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కల్పన, డాక్టర్ రాజేష్, ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, సిహెచ్ఓ విజయ్ కుమార్, సూపర్వైజర్లు వెంకటమ్మ, ఉమా, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జిల్లా లో ఈనెల 10 నుంచి 17 వరకు నిర్వహించే నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని బిజినపల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ ఎం.శివకుమార్ తెలిపారు. 17న 1 నుంచి 19ఏళ్ల వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత



పాఠశాలలో మండలంలోని అన్ని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నులిపురుగుల వల్ల కలిగే నష్టాలు అవిరాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి తెలిపారు. కార్యక్రమంలో లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి.నారాయణ స్వామి, డాక్టర్ ఆలోచన, మండల విద్యాధికారి పి.రఘునందన్ శర్మ, ఆరోగ్య విస్తరణ అధికారి రమేష్ కుమార్, బాదం రాజేష్, మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు స్కూల్ నోడల్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు పోతున్న పట్టించుకోరా.. గురుకుల విద్యార్థులను కాపాడండి

- బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



నవతెలంగాణ-వెల్దండ

ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకుల పాఠశాలలో విద్యార్థుల ప్రాణాలు పోతున్న ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా అని మాజీ గురుకులాల ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌లు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని చోక్కన్నపల్లి గ్రామానికి చెందిన బాలానగర్ గురుకుల పాఠశాలలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కొమ్ము ఆరాధ్య కుటుంబ సభ్యులను వీరు సంయుక్తంగా పరామర్శించి ఓదార్చారు. అంతకుముందు ఆరాధ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆరాధ్య కుటుంబానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రూ.51వేల చెక్కు, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గురుకులాలలో చదువుతున్న 56 మంది విద్యార్థుల నిండు ప్రాణాలు విడిచిన ప్రభుత్వంలో స్పందన లేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిదర్శనం అన్నారు. ఆరాధ్య మృతిపై వారి తల్లిదండ్రులైన రమేష్, రజితలకు అనుమానాలు ఉన్నాయని మహబూబ్‌నగర్ ఎస్పీకి ఫోన్ ద్వారా ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ తెలిపి విచారణ చేయాలని కోరారు. ఆరాధ్య కుటుంబానికి తగు న్యాయం చేసే విధంగా విచారణ చేసి ప్రభుత్వ పారంగా ఆదుకోవాలని వారు కోరారు. ఆరాధ్యకు పట్టిన గతి మరీ విద్యార్థికి పట్టకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విజితా రెడ్డి, రాములమ్మ, మండల బీఆర్ఎస్ నాయకులు పుట్టారామిరెడ్డి, జంగయ్య, మధుసూదన్ రెడ్డి, నిరంజన్, ఆనంద్, రవి తదితరులు ఉన్నారు.

జిల్లాల్లో మొదటి ధరణి రిజిస్ట్రేషన్ బాధితుని సమస్య పరిష్కారం

నవతెలంగాణ స్పందన



నవతెలంగాణ-ఉప్పునుంతల

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ధరణి రిజిస్ట్రేషన్ జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ధరణిలో రిజిస్ట్రేషన్ చేసుకున్న ఉప్పునుంతల మండలం మర్రిపల్లి గ్రామస్తుడైన కుందేళ్ళ వెంకటరమణ తల్లి పేరు నుంచి గిఫ్టు డీడీగా అక్టోబర్ 2021లో తన పేరు మీద చేసుకున్నాడు. ధరణిమొదటి సారి కావడంతో తెలుగులో తన పేరు కొన్ని తప్పులు దొర్లాయి. బాధితుడు రోజుల తరబడి పలమార్లు ఎమ్మార్వో, కలెక్టర్ ప్రజావాణికి ఎన్నోసార్లు విన్నవించుకున్న ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోలేదు. నవతెలంగాణ పత్రిక దృష్టికి సమస్య రాగా. 'నాలుగేండ్లైన ధరణిలో అక్షర దోషం మార్చలే' అనే కథనాన్ని గతనెల 20న ప్రచురించగా వెంటనే స్పందించిన జిల్లా రెవెన్యూ కలెక్టర్, ఎమ్మార్వో ప్రమీల బాధితుని సమస్య ఎవరి పరిధిలో ఉన్నట్లని పూర్తి పరిశీలన కొనసాగించి శుక్రవారం బాధితుని కుందేళ్ళ వెంకటరమణ అక్షర దోషానికి నాందిపలికి పూర్తి పేరు సవరణ చేసి నమోదు చేసిన జిల్లా కలెక్టర్ యజమాన్యానికి, నవతెలంగాణ పత్రిక రిపోర్టర్ లక్ష్మణ్‌కు బాధితుడు ఫోను ద్వారా తెలిపి హర్షం వ్యక్తం చేశాడు. పత్రిక పట్టించుకోకపోతే సమస్య పరిష్కారం కాకపోయుండేదని పత్రికను కొనియాడారు. నవతెలంగాణకు ఎప్పుడు రుణపడి ఉంటానని కుందేళ్ళ వెంకటరమణ తెలిపారు.

వికలాంగుల హక్కుల సాధనకై ఛలో ఢిల్లీ

నవతెలంగాణ-తాడూర్

వికలాంగుల హక్కుల సాధనకై జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బాలేశ్వర మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా ఎన్‌పీఆర్‌డీ వికలాంగుల సంఘం ప్రతినిధులు ఫిబ్రవరి 10న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాకు తరలి వెళ్లారని తెలిపారు వికలాంగులకు కేంద్ర ప్రభుత్వం రూ.5వేల కనీస పెన్షన్ ఇవ్వాలని, ఉపాధి హామీ పథకంలో వికలాంగులక 200 రోజులు పని కల్పించాలని, అంత్యోదయ అన్న యోజన కార్డులు ఇవ్వాలని, 2016 వికలాంగుల రక్షణ చట్టం సవరణలు ఉపసంహరించుకోవాలని, వికలాంగుల వాడే పరికరాలపై జీఎస్టీ పన్ను ఎత్తివేయాలని తదితర డిమాండ్లతో ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల నుంచి వేలాదిమంది వికలాంగులు ఈ ధర్నాలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కుర్మయ్య, లింగం గౌడ్, నాగరాజు పాల్గొన్నారు.

స్వీపర్ శాంతమ్మకు ఎమ్మెల్సీ నివాళి



నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీలో స్వీపర్‌గా పని చేస్తున్న గంగారం శాంతమ్మ శుక్రవారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి మండల కేంద్రానికి చేరుకుని శాంతమ్మ పార్థివదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిశుభ్రతకు పనిచేసిన శాంతమ్మ మర ణించడం చాల బాధాకరమన్నారు. ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఆయన వెంట సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య పార్టీ టౌన్ అధ్యక్షులు వారణాసి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీలు అతినారపు విజయలక్ష్మి, హుస్సేన్, మాజీ వార్డుసభ్యులు గుగ్గిళ్ళ ప్రకాష్, బాలరాజు, కాంగ్రెస్ నాయకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలను సందర్శన

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

మండల పరిధిలోని మొల్లచింతలపల్లి గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్ మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా తమ వ్యక్తిగత పనిమీద దృష్టి పెట్టి పాఠశాలను పట్టించుకోవడంలేదన్నారు. సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ఇవ్వాలన్నారు. గిరిజన విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి శివ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



కోడిపందాలు ఆడుతున్న నలుగురు వ్యక్తుల అరెస్ట్

- కేసు నమోదు



నవతెలంగాణ-తెలకపల్లి

కోడిపందాలు ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి కేసులు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం తెలకపల్లి మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామ శివారులో ఉన్న బుగ్గ వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర శుక్రవారం పెద్దపల్లి బాలస్వామి, కస్తాల భాస్కర్, జనార్ధన్, చాకలి సలేశ్వరం అనే నలుగురు వ్యక్తులు కోడిపందాలు ఆడుతుండగా వారిని పట్టుకుని వారి దగ్గర నుండి రెండు కోళ్లు, 3000 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి.నరేష్ తెలిపారు

రోడ్డు ప్రమాదాల నివారణకు చేస్తున్న కృషి అభినందనీయం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

మానవతా ఫౌండేషన్ సభ్యులు రోడ్డు ప్రమాదాల నివారణకు చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. క్యాంపు కార్యాలయంలో ప్రమాదాల నివారణకు సంబంధించిన గోడపత్రిక శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మానవత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజల్లో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగడం మంచి ప్రయత్నమన్నారు. ఆరు నెలల నుంచి రోడ్డు ప్రమాదాల నివారణకు ఫౌండేషన్ సభ్యులు వివిధ అంశాలపై చేస్తున్న కార్యక్రమాలు చెప్పటం పట్ల సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనందకుమార్, సీఐ నాగార్జున, ఎస్సై మాధవ రెడ్డి, సంజీవ్ కుమార్, రమాకాంత్ రెడ్డి, మానవత ఫౌండేషన్ అధ్యక్షురాలు డా.రమ్య, సౌజన్య, ఫౌండేషన్ సభ్యులు డా.శరత్ వీరమల్ల, సందీప్, ప్రవీణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
శనివారం | ఫిబ్రవరి 08, 2025 | www.navatelangana.com

జిల్లాకేంద్రంలో సామూహిక ఉపనయనం



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లాకేంద్రంలోని ఈశ్వర్ మందిర్ మడిమహల్‌లో శుక్రవారం నిర్వహించిన సామూహిక ఉపనయన (ముంజీ) కార్యక్రమానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరయ్యారు. శివాలయంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు రాజ్‌కుమార్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రుద్రారెడ్డి, శివరాజ్, శ్రీనివాస్, చామకూర నగేష్, ఎం. సంతోష్, వై.సంతోష్, వెంకటరావు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి : ఎస్ఐ



నవ తెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రం లోని సత్యనారాయణ చౌరస్తా, యాద్గిరి ప్రధాన రహదారి పై ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహన దారులకు రోడ్డు భద్రత నియమాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రేవతి మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. వాహన దారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుం దని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమా నాతో పాటు జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉం దని, వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి : ఎంపీడీవో



నవ తెలంగాణ - ఊట్కూ ర్

పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం.. మధ్యాహ్నం భోజనం అందించాలని ఎంపీడీవో ధనుంజయ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఎంపీడీఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్య బోధనలు చేయాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత శాతం తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనానికి ఎప్పటికప్పుడు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందే విధంగా ఉపాధ్యాయుల బృందం చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. అంతుకుముందు మధ్యాహ్న భోజనంకు సంబంధించిన బియ్యాన్ని వంటగదిని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం పాఠశాలలోని రిజిస్టర్‌ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, స్థానిక పంచాయతీకార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

'యువత క్రీడల్లో రాణించాలి'



నవ తెలంగాణ - ఊట్కూర్

యువత క్రీడారంగంలో రాణించాలని అంబ త్రే య క్షేత్రం గురువు ఆదిత్య పర శ్రీ స్వామి, బండ్ల లక్ష్మి కాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అవసలోని పల్లి గ్రామంలో నిర్వహించిన అవసలోని పల్లి ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ రోహిత్ లెవెన్ విరాట్ కోహ్లీ 18 మధ్య జరిగింది. ఇందులో భాగంగా విరాట్ కోహ్లీ 18 మొదటి విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఆదిత్య పర శ్రీ స్వామి మొదటి జట్టుకు రూ.50 వేలు , బండ్ల లక్ష్మి కాంత్ రెడ్డి రెండో విజేత జట్టుకు రూ.30 వేలు అందజేశారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన క్రీడాభిమానులను టోర్నమెంట్ నిర్వాహకులు నరసింహ రవికుమార్ నరేష్‌ను వారు అభినందించారు.

పది క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలి

- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు గువ్వల శివరాజ్ మహారాజ్

నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మండలకేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ కేంద్రం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న కందులను ఎకరాకు 10 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల శివ రాజ్ మహారాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్రంలో కంది రైతులు పండించిన పంటను ప్రైవేట్ మార్కెట్లో అమ్ముకుంటే దళారీల చేతిలో నష్టపోతామనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న కొనుగోలు కేంద్రంలోనీ మార్కెట్ యార్డులో అమ్ముకుందామని తెచ్చిన పంటను మొత్తం కొనుగోలు చేయకుండా వాటిలో ఎకరాకు 3 క్వింటాళ్ల 30 కిలోలు మాత్రమే కొనుగోలు చేయడం వల్ల రైతులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కొంతమంది రైతులు మిగిలిన కందులను ఏమి చేయలేని స్థితిలో మార్కెట్లో అధిక వడ్డీకి దళారీలకు అమ్ముకొని నష్టపోతున్నారన్నారు. రైతులు పండించిన పంట మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. దీని ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని కావున ప్రభుత్వం, వ్యవసాయ శాఖ వెంటనే స్పందించి కందుల కొనుగోలు క్వింటాలను3 నుంచి 10 క్వింటాళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డేవిడ్ మహారాజ్, యువ రైతులు తదితరులు పాల్గొన్నారు.



మహిళలు క్రీడల్లో రాణించాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవ తెలంగాణ - నారాయణపేట

కరీంనగర్ జిల్లాలో జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన మూడవ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2025 లో భాగంగా నారాయణపేట జిల్లా నుంచి ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ సంధ్యారాణి లాంగ్ జంప్ లో 4.10 మీటర్లు జంప్ చేసి బ్రౌన్ మెడల్ సాధించింది. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఎస్పీ కార్యాల యంలో మర్యాదపూర్వకంగా ఎస్పీని కలిశారు. ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుల్ సంధ్యా రాణికి మెడల్ ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలలో మహిళలు రాణించాలని సూచించారు. క్రీడాకారుల విజయాలు పోలీస్ శాఖలో స్ఫూర్తిని పెంపొందించడంలో ముఖ్యపాత్ర వహిస్తాయని, క్రీడలు శరీర ధృడత్వం, మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని, క్రీడాకారులు తమ కృషి పట్టుదలతో సాధించిన విజయాలు పోలీస్ శాఖకు గర్వకారణం అని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని తెలిపారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మీపతిగౌడ్

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ , సీనియర్ సివిల్ జడ్జ్ వింధ్య నాయక్ ఆదేశాల మేరకు.. శుక్రవారం నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రీసాయి స్కూల్, చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మి పతి గౌడ్ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిం దని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని అన్నారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదని, పేదరిక నిర్మూలన, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రత, ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతాయని అన్నా రు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు వివిధ రకాలైన విశ్వకర్మ యోజన





కిసాన్ సమ్మాన్ యోజన, కిసాన్ సమృద్ధి యోజన పథకాలు ఉన్నాయని తమ తల్లితండ్రులకు తెలియ జేయాజెసి వాటిని ఉపయోగించుకోవాలని , వివిధ ప్రభుత్వ పథకాలపై వివరించారు. మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం, అక్షరాస్యత , చట్టపరమైన అవగాహన, సమాజం లోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్ద వారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ ,పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని, వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డేజ్ హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్, వినియోగదారుల హక్కుల రక్షణ , న్యాయపరమైన రక్షణ, చట్టప రమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వం టివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్య ను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.

నులిపురుగుల నివారణపై అవగాహన

నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూ ర్ లోనిరైతు వేదిక భవనంలో మండల టాస్ఫోర్స్ మీటింగ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉట్కూర్ వైద్యాధికారి డా . ఆర్.సంతోషి సమక్షంలో పాఠశాల ఉపాధ్యాయులకు, అంగన్వాడీ కార్యకర్తలకు ఆశా కార్యకర్తలకు ఆరోగ్య సిబ్బందికి నులిపురుగుల నివారణ దినం పై శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ సంతోషి మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ సోమవారం ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ ఆల్బెండ జోల్ మాత్రల పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. ఒకటి నుంచి ఐదు సంవత్సరాల చిన్నారులకి అంగన్ వాడీ కేంద్రంలో 6 నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు పాఠశాలల్లో, కాలేజీలలో ఆల్బెండ జోల్ మాత్రలు పంపిణీ చేయ డం జరుగు తుందన్నారు. ఒకటి నుంచి రెండు సంవత్సరాల వయస్సు వారికి సగం మాత్ర ఆల్బెం డజోల్ మాత్రను పొడిచేసి పాలల్లో గాని నీళ్లలో కలిపి తాపించాలని అన్నారు. రెండు నుంచి మూడు సంవత్సరాల్లోపు వారికి ఒక మాత్రను రెండు చెంచాల మధ్య పొడి చేసి తాగించాలన్నారు. 3-19 సంవత్సల్లోపున్న చిన్నారులకు ఒక మాత్రను చప్పరించి నమిలి మింగా లని సూచించారు. ఈ ఆల్బెండజోల్ మాత్ర మింగించడం వల్ల పిల్లల్లో రక్తహీనత ,పోషకాహార లోపం, బరువు తగ్గుట ,ఏకాగ్రత లోపించటం తదితర లక్షణాలన్నీ రాకుండా నివారించవచ్చని అన్నారు. జ్వరంతో గాని వేరే అనారోగ్య కారణాలతో బాధపడుతూ ఉండే పిల్లలకు ఈ మాత్రల పంపిణీ జ్వరం తగ్గిన తర్వాత ఇవ్వాలని పేర్కొన్నారు. 17న సోమవారం మాత్రలు తీసుకోకుండా మిగిలిన పిల్లలకు ఆల్బెండజోల్ మాత్ర పంపిణీ చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఆర్ . సంతోషి, ఎం.ఎల్.ఎచ్. పి.డా . భవాని , ఎం.ఎల్.ఎచ్.పి- నరసింగమ్మ ,ఎం.ఎల్.ఎచ్. పి.డా. నరేందర్ ,ఆరో గ్య విస్తరణా ధికారి విజయ్ కుమార్, పర్యవేక్షకురాలు మణి మాల , పర్యవేక్షకుడు సురేష్, ఆరోగ్య కార్యకర్తలు గోవిందమ్మ,కవిత ,మహేశ్వరి, సుజాత, దేవిక, మంజుల, లక్ష్మి అంగన్‌వాడీ కార్యకర్తలు , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆకస్మికంగా పాఠశాల తనిఖీ



నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండలంలోని శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో మార్లబీడు గ్రామంలోని ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఐఎస్ బోయ్స్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలు, వసతి సదుపాయాలు, భోజన నాణ్యత, పరిశుభ్రత తదితర అంశాలను సమీక్షించారు. ప్రిన్సిపాల్ కె. శ్రీనివాసరావు పాఠశాల పరిస్థితులపై వివరించగా, ప్రస్తుత విద్యార్థుల సంఖ్య 564, ఉపాధ్యాయుల సంఖ్య 28 గా ఉందని తెలియజేశారు. విద్యార్థులతో ముఖా ముఖి సంభాషిస్తూ వారి అభిప్రాయాలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా ప్రమాణాలు అందించాలని, భోజన నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, హాస్టల్ సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంతేకాకుండా, రాత్రి భోజనాన్ని విద్యార్థులతో కలిసి సేవించిన కలెక్టర్, అందించే భోజనం నాణ్యత తక్కువగా ఉందని గమనించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను ప్రశ్నించి,తక్కువ నాణ్యత కలిగిన ఆహారం అందుతున్నదని తెలుసుకున్నారు. ఈ విషయంలో ఫుడ్ కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రత్యేకంగా, విద్యార్థులకు అందిస్తున్న హాస్టల్ వసతులు, భోజన నాణ్యతను పరిశీలించేందుకు కలెక్టర్ రాత్రి హాస్టల్‌లోనే విద్యార్థులతో కలిసి బస చేస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలో అధ్యాపకులు, విద్యార్థులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా.. బీఆర్ఎస్

- మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్ధన్ రెడ్డి



బిజినేపల్లి : మండలంలోని కారుకొండ గ్రామానికి చెందిన బొట్క భీమయ్య ఇటీవల ప్రమాదవశాత్తున మృతి చెందాడు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ రూ.2 లక్ష రూపాయలను పార్టీ బీమా కింద మృతుని తండ్రి బొట్క రాములుకు చెక్కును అందజేశారు. ఇది పేదల పార్టీ అని మాజీ ఎమ్మెల్యే మరి జనార్ధన్ రెడ్డి వారి కుటుంబాలకు భరోసా ఇస్తూ పార్టీకి కార్యకర్తలే అండగా ఉంటు న్నారని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు తెలుసుకొని వారికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అదేవిధంగా ఈ బీమా పథకానికి పార్టీ ప్రీమియం చెల్లిస్తుందని ,అందుకు సాక్ష్యం ఈ చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ మీ కుటుం బానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఏ సమ స్య వచ్చినా నేను దగ్గర ఉండి తీర్చే విధంగా ప్రయత్నం చేస్తానని కుటుంబాలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల నాయకులు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ చిన్నారెడ్డి , మాజీ ఎంపీటీసీ తిరుపతిరెడ్డి , సురభి శేఖర్ రావు, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు పులేందర్ రెడ్డి , శ్రీనివాస్ గౌడ్ , బొట్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ- బిజినేపల్లి

మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామంలో భోకి మైబు మరణించిన సమాచారాన్ని తెలుసుకున్న గ్రామ మాజీ ఎంపీటీసీ మారేపల్లి చంద్ర గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని చెప్పి ఐదువేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడ్డం రామచందర్ , ఏనగు చంద్రశేఖర్ , తిమ్మక్క , కృష్ణయ్య , ఏలుగు వెంకటయ్య , నీల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినినీ సన్మానించిన.. ధర్మ సమాజ్ పార్టీ నాయకులు



నవతెలంగాణ - మక్తల్

నారాయణ పేట జిల్లా కేంద్రంలో జనవరి 25వ తేదీన నిర్వహించిన జాతీయ ఓటర్ దినోత్సవంలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై విద్యార్థిని అనూష చక్కగా ఉపన్యాసంలో వివరించినందుకు కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా మొదటి బహుమతి సాధించింది. శుక్రవారం ధర్మ సమాజ్ పార్టీ నాయకులు విద్యార్థినీ అనుషాను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మంతన్ గోడ్ గ్రామానికి చెందిన అనూష మంతెనగోడు ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఇంత చిన్న వయసులో ఓటు హక్కు పాముఖ్యతను ఓటు హక్కును ఏ విధంగా వినియోగించుకోవాలనే విషయాల పట్ల అవగాహన కలిగి ఉన్నందుకు ధర్మ సమాజ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. యువకులు విద్యార్థులు ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులకు ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేసే బాధ్యత తమపై ఉందని అన్నారు. అనూషను ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ విద్యార్థిని మునుముందు ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు గువ్వల శివరాజ్ మహా రాజ్ , జిల్లా నాయకులు దశరత్ అడ్వొకెట్ శ్యామ్ కుమార్ , పీ.డీ ఆంజనేయులు మహారాజ్ దినేష్, నాగేష్ వెంకటేష్, మల్లేష్, రాజు, దయానంద్,నరసింహ, నరసన్న, శివాజీ మహారాజ్ గువ్వల తిరుపతి, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .

వివాహ వేడుకల్లో.. డీసీసీ జిల్లా అధ్యక్షులు



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూర్ లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శంకర్‌గౌడ్ కుమార్తె వివాహ వేడుకల్లో శుక్రవారం డీసీసీ జిల్లా అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి ,ఆర్.హనుమంతు రాము గౌడ్ , అనిల్ గౌడ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు : ఎస్ఐ



నవతెలంగాణ - మక్తల్

జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఉత్తర్వుల మేరకు.. జాతీయ రహదారి 167 పై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం మక్తల్ లోని బస్టాండ్ ఏరియాలో, బొందలకుంట గ్రామ క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు సూచికలను, స్పీడ్ బ్రేకర్స్, బరికేట్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులకు స్పష్టంగా కనిపించే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలు నడిపించే సమయంలో రహదారిపై సైన్ బోర్డ్స్ గమనిస్తూ వాహనాలు నడపాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని తెలిపారు. వాహనదారులు సీట్ బెల్టు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని పేర్కొన్నారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
శనివారం | ఫిబ్రవరి 08, 2025 | www.navatelangana.com

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ - ఇటిక్యాల

జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండలంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ ఆంజనేయ గౌడ్‌ను ఎర్రవల్లి మండల బీఆర్ఎస్ నాయకులు పల్లె రాజు ఘనంగా సన్మానించారు. రాజకీయాల్లో యువకులు రావాలని, రాజకీయాలంటే బావి భారత భవిష్యత్తును నిర్ణయించడానికి వచ్చే అవకాశం అని, అభివృద్ధి యువ రాజకీయ నాయకుల చేతుల్లోనే ఉందని చెబుతూ, ప్రస్తుత రాజకీయాల్లో నీ వంతు పాత్రను సంపూర్ణంగా నిర్వహించాలని, ఎర్రవల్లి ప్రాంత అభివృద్ధి కొరకు పాటు పడాలని, ప్రజా సేవలో నిస్వార్థంగా ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచిస్తూ అంజన్న అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, పెద్ద రామయ్య, వీరన్న, అంజి, నాగరాజు, రాము, నరసింహ, కొండల్, ఆంజనేయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ బియ్యాన్ని పంపిణీ చేయండి

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సీఎంఆర్ బియ్యాన్ని వెంటనే డెలివరీ అయ్యేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం ఐ డీ ఓ సీలో అయన చాంబర్ నందు ఖరీఫ్ 2024-25 ధాన్యం డెలివరీ పై పాల్గొన్న 37 రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైస్ మిల్లులో నిలువ ఉంచిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లింగ్ చేసి సరఫరా చేయాలని మిల్లర్లను ఆదేశించారు. సీ ఎం ఆర్ రైస్ సమయానికి సరఫరా చేయడం ద్వారా పేదలకు ప్రభుత్వ పథకాల ద్వారా అందించే ఆహార భద్రతలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉంటుందని అన్నారు. సన్న బియ్యాన్ని సమర్థవంతంగా డెలివరీ చేయాలని సూచించారు.. ఖరీఫ్ 2024-25 పంటకు సంబంధించి ఇప్పటివరకు ఇవ్వని బ్యాంకు గ్యారెంటీ లను త్వరగా ఇవ్వాలన్నారు. ప్రతి రైస్ మిల్లులో నిలువ ఉంచిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని డీ.టీ. లకు సూచించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ స్వామి కుమార్, జిల్లా మేనేజర్ విమల, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

మితిమీరుతున్న.. హిజ్రాల ఆగడాలు

- హిజ్రాలకు యువకులే టార్గెట్
- హిజ్రాల ఆగడాలకు ఓ యువకుడు బలి
- సంగాల పార్కు, పర్మాలస్టేజ్, శెట్టి ఆత్మకూరుస్టేజ్, జాంపల్లి కాలువ వద్ద నిత్యం కలెక్షన్‌లు
- ఆందోళనలో ప్రజలు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా లో హిజ్రాల ఆగడాలు ఆగటం లేదు. రాష్ట్రంలో కొందరేమో.. ఆత్మగౌ రవంతో ఆయా రంగాల్లో కష్టపడి రాణిస్తుంటే.. అందు కు భిన్నంగా.. గద్వాల జిల్లాలో మాత్రం హిజ్రాలు జనాలకు డబ్బులు డిమాండ్ చేస్తూ దౌర్జన్యం చేస్తున్నారు. హిజ్రాలకు ఎంతో కొంత దానం చేస్తే అంతా మంచి జరుగుతంటారు. ప్రస్తుతం అందుకు బిన్నంగా కనిపిస్తుంది. కొందరు హిజ్రాలు బలవంతపువసూళ్లకు పాల్పడుతున్నారు.దీంతో హిజ్రాలను చూసి ప్రజలు భయాందోళనకు గురయ్యే పరిస్థితి నెలకొంది.

మితీమీరుతున్న ఆగడాలు..

జిల్లా కేంద్రంలో హిజ్రాల ఆగడాలు పెరిగిపోతున్నాయి. ఏదైనా ఫంక్షన్ జరిగిందంటే చాలు.. అక్కడికి గ్రూపులుగా వచ్చి అప్పుడున్నట్టుగా వేలకు వేలు డిమాండ్ చేస్తూ.. నానా హంగామా సృష్టిస్తున్నారు. ఒకవేళ ఇవ్వకపోతే.. ఇక వాళ్లను తట్టుకోవటం కష్టమే. అలాంటి సన్నివేశాలు జిల్లా కేంద్రంలో అనేకంగా చోటుచేసుకున్నాయి. ఓ టీవీ షో రూమ్‌ఓపెనింగ్.. ఓచికెన్‌షాప్‌ఓపెనింగ్... ఓ బట్టల షాప్ ఓపెనింగ్ అనేక వ్యాపార సంస్థలను టార్గెట్ చేశారు. అంతే కాదు ఇటీవల పలు కాలనీలో ఇంటి గృహప్రవేశాలు నిర్వహిస్తే... డబ్బులు ఇచ్చేంత వరకు వదలలేదు. దుమ్ము ఎత్తిపోసి నానా హంగామ సృష్టించిన సంఘటనలు లేకపోలేదని పలువురు పేర్కొన్నారు. ఇచ్చేవరకు వదిలిపెట్టకుండా తిట్లు శాపనార్థాలతో. ఆగమాగం చేస్తారని, బంధువుల ముందు వాళ్ల రచ్చ చేస్తుంటే పరువు పోతుందనో లేదా ఫంక్షన్ డిస్టర్బ్ అవుతుందన్న భయంతోనో వాళ్లు అడిగినంత సమర్పించుకుని.. వారి పీడ వదిలించుకుంటున్నారు. గద్వాలలో ఎక్కడైనా శుభకార్యం చేయాలంటేనే జనాలు భయపడే పరిస్థితి వచ్చిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఎక్కడ పందిరి కనిపించినా.. చిన్న డెకరేషన్ కనిపించినా.. గ్యాంగ్‌లు దిగిపోతాయి. ఇంటి నిండాచుట్టాలు ఉన్న సమయంలో వచ్చి కుటుంబం సభ్యులను డబ్బులు డిమాండ్ చేస్తారు.

ముందుగానే రెక్కీ...

జిల్లా కేంద్రంలో ఎక్కడ శుభకార్యం జరుగుతుందో... హిజ్రాలు ఒక్క రోజు ముందుగానే రెక్కి నిర్వహిస్తారు. ఆటోలో, టూవీలర్ పైన హిజ్రాలకు సంబంధించిన వాళ్లు గద్వాలలో గల్లీ గల్లీ తిరిగి సమాచారాన్ని సేకరిస్తారు. శుభాకార్యం రోజు రంగంలోకి గుంపులు గుంపులుగా చేరుకొని రూ.30వేల నుంచి రూ.లక్ష వరకు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. డబ్బులు ఇచ్చేవరకు వదిలిపెట్టకుండా తిట్లు శాపనార్థాలతో.. ఆగమాగం చేస్తారని. బంధువుల ముందు వాళ్లు రచ్చ చేస్తుంటే పరువుపోతుందనో లేదా ఫంక్షన్ డిస్టర్బ్ అవుతుందన్న భయంతోనో వాళ్లు అడిగినంత సమర్పించుకునే పరిస్థితి. వాళ్ల మీద పోలీసులకు ఫిర్యాదు చేద్దామనుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోరేమోనని ఫిర్యాదు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు.

హిజ్రాల వలలో యువత ..

పుట్టుకతో హిజ్రాలు కాకున్న కొందరు హిజ్రాలుగా మారి జిల్లా కేంద్రంలో చాల మంది యువకులు వారి వలలో పడినట్లు సమాచారం. జిల్లా కేంద్రంలో



ఆటో డ్రైవర్లు హిజ్రాలకు ఓ ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి తరలించే క్రమంలో ఆటోడ్రైవర్లకు వారితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త.. సన్నిహి తంగా మారడంతో ప్రేమగా మారింది. ఈ క్రమంలో కొందరు యువకులు కట్టుకున్న భార్యను, తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులకు దూరమై... హిజ్రాల చుట్టే తిరుగుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో చాల మంది హిజ్రాల వలలో పడి జీవితాలను నాశనంచేసుకున్న పరిస్థితి దాపురించిందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా హిజ్రాల ఆగడాలకు చెక్ పెట్టకుంటే.. జిల్లా ప్రజలు పలు ప్రమాదాల్లో పడే అకవావాలు లేకపోలేదని పలువురు చర్చించుకుంటున్నారు.

బీసీలకు తీవ్ర అన్యాయం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.కురువవిజయ్‌కుమార్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల ద్రోహి అని, బీసీలకు తీవ్ర అన్యాయం చేశారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ కుమార్ అన్నారు. 2023 నవంబర్ 10న కామారెడ్డి లో జరిగిన బీసీ డిక్లరేషన్‌లో పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరా మయ్యతో బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలకు ధోకా చేశారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 నెలలలోపు బీసీ కులగణన చేసి స్థానిక ఎన్నికలలో 23 శాతం నుంచి 42 శాతానికి రిజర్వేషన్ లను పెంచి చట్టబద్ధత కల్పిస్తామని మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని తెలంగాణాలో బొందపెడుతామని అన్నారు. గతంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014లో జరిపిన సమగ్ర కుటుంబ సర్వేను 24 గంటలలోనే సర్వే చేయించి బీసీల జనాభా తెలంగాణాలో 51 శాతం అని తేల్చిన గొప్పనాయకుడనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని, తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో ఏర్పాటు చేసిన జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ సైతం తెలంగాణ రాష్ట్రంలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు కలిపి 93శాతం ఉన్నారని రిపోర్ట్ ఇచ్చారని అన్నారు. 2011లో నేషనల్ శాంపుల్ సర్వే, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2014లో కేసీర్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిపిన ఎస్ కే ఎస్ సర్వే ద్వారా తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు 93 శాతం ఉన్నారని, అందులో బీసీలే 51శాతంకు పైగా ఉన్నారని సర్వేలో తేలిందని ఇది చాలా దురదృష్టకరం అన్నారు. 2014 లో జరిగిన సర్వేలో బీసీలు 51 శాతం ఉంటె 2025లో జనాభా పెరగాలి గాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అశాస్త్రీయంగా సర్వే జరపడంతో బీసీల జనాభా 46 శాతానికి పడిపోవడం చూస్తే బీసీలను ఎలా మోసం చేస్తుందో ఇట్టే అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇస్తామని ఇప్పుడు కోర్టు జడ్జిమెంట్లను కోడ్ చేస్తూ పార్టీ పరంగా ఇస్తామని మాట మార్చడం అత్యంత దుర్మార్గం అని అన్నారు. అబద్ధాలకు ప్రతి రూపమే కాంగ్రెస్ అని అన్నారు. హైకోర్టు ఆదేశాలతో బుసాని వెంకటేశ్వరావు నేతృత్వంలో డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు అయినప్పటినుంచి బీఆర్ఎస్ మొదటి నుంచి చెబుతున్నామని సర్వే క్షేత్రస్థాయిలో సమగ్రంగా జరపాలని, లేని పక్షంలో కరెక్ట్ రిజల్ట్ ఉండదని మేము ప్రభుత్వం దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లినా ఈ ప్రభుత్వం వినకుండా ప్లానింగ్ కమిషన్ ద్వారా ఎన్యుమరేటర్స్ కి సరైన శిక్షణ లేకుండా మధ్యాహ్నం తర్వాత ఊర్లలో ప్రజలు ఇళ్ల దగ్గర లేనప్పుడు సర్వే చేశారని అన్నారు. పట్టణ ప్రాంతాలలో సమగ్ర సర్వే సక్రమంగా జరగలేదని, ఈ సర్వేలో అనేక రకాల ప్రశ్నలు ఆర్థికపరమైన అంశాలు ఆధార్ కార్డు, పాన్ కార్డు ఇలా అనేక వ్యక్తిగత విషయాలు అడగడం ద్వారా ప్రజలు అందులో పాల్గొనలేదని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం జరిగిన తప్పిదాలను గమనించి మరొకసారి ప్రత్యేక సర్వే జరిపించాలని డిమాండ్ చేశారు. ఏది ఏమైనా ఎలక్షన్ లో వాగ్దానం చేసిన విధంగా చట్టపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేయాలనీ, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో బీసీ సమాజం తగిన గుణపాఠం చెప్పటానికి సిద్ధంగా ఉందని హెచ్చరించారు.

నేటినుంచి విగ్రహాల ప్రతిష్టాపన

నవతెలంగాణ- కోడేరు

మండల పరిధిలోని రాజాపూర్ గ్రామంలో సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో విద్యా గణపతి, రామలింగేశ్వర స్వామి, నాగదేవత విగ్రహాల పునప్రతిష్ట కార్యక్రమాన్ని ఫిబ్రవరి 8, 9, 10 తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 8న, మహా గణపతి పూజ, రక్షబంధనం, పుణ్యాహవచనం, అగ్ని ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 9వ తేదీన ఆవాహిత దేవత హెూమం, ప్రదోష పూజలు, 10వ తేదీన యంత్ర స్థాపన ప్రాణ ప్రతిష్టాపన విద్యా గణపతి రామలింగేశ్వర స్వామి నాగదేవత విగ్రహాల పునప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆలయంలో జరిగే కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

వివాహ వేడుకల్లో.. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ

నవతెలంగాణ - మల్దకల్ /ధరూర్



మల్దకల్ మండల కేంద్రంలోని స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో, ధరూర్ మండలంలోని మర్లబీడ్, అల్వాలపాడు, పార్చర్ల, పెద్ద చింతరేవుల గ్రామాలలోని ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో జరిగిన పలు వివాహ వేడుకలలో జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంబడి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, అల్వాల రాజశేఖర రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పటేల్ శ్రీనివాసులు, భాస్కర్ యాదవ్, డీటీడీసీ నర్సింహులు, మాజీ ఎంపీపీ గోవింద్, సిక్కిల మల్దకల్, మాజీ ఎంపీటీసీ రాముడ, భగవంతుడు, లక్ష్మీనారాయణ, ఓబులోని పల్లి పరుశరాముడు, కర్ణకర్, కృష్ణ ,చింతరేవుల సురేష్ ఆనంద్, శివరాజ్, గోపాల్, నల్లారెడ్డి, ఆంజనేయులు, ఓబులోనిపల్లి పరుశరాముడు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. ఎమ్మెల్యే తనయుడు

ధరూర్ మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే తనయుడు బండ్లసాయిసాకేత్ రెడ్డి హాజరై నూతన వధూ వరులను అక్షంతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బజారి, నాయ కులు అజయ్, శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి, డీ.వైస్ రామన్న, సంతోష్, వెంకటేష్, తిమ్మప్ప, నాయ కులు , కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. రంజిత్ కుమార్..

గద్వాల నియోజకవర్గంలోని గుడ్డెందొడ్డి, నందిన్నె, అల్వాలపాడులో శుక్రవారం జరిగిన వివాహ ,శుభకార్యాలలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, మండల అధ్య క్షుడు బలరాం నాయుడు, ధరూర్ మండల ఉపా ధ్యక్షులు అడవి ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్ నాయకులు భూపతి నాయుడు వెంకటేష్ ,అమరేష్, అంజి, ఆంజనే యులు, సర్వేశ్, నాగేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.





వడ్ల వీధిలో .. ఐదు మిషన్ భగీరథ కొళాయిలు

- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల పట్టణంలోని వడ్ల వీధిలో మిషన్ భగీరథ పథకం కింద తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన కొళాయిలను ఒకే చోట ఐదు వరకు బిగించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కొళాయిల ఏర్పాటులో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు విమర్శిస్తున్నారు. ఒకే చోట ఐదు కొళాయిలు.. వృథాగా నీరు మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికీ తాగు నీరు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యం. అయితే ఇక్కడ మాత్రం ఒకే చోట ఐదు కొళాయిలను ఏర్పాటు చేశారు. దీంతో నీరు వృథాగా పోవడంతో పాటు, ప్రజలకు ఉపయోగకరంగా లేకుండా పోతుండడంతో ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు పేర్కొంటున్నారు. సరైన ప్రణాళిక లేకుండా, క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండానే కొళాయిలను ఏర్పాటు చేశారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. నీటిని వృథా చేయడం సరికాదని, వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యపై స్థానిక అధికారులు మాత్రం ఇంకా స్పందించలేదు. దీనిపై వారి వివరణ కోసం వేచి చూడాల్సి ఉంది. ప్రభుత్వ లక్ష్యానికి విరుద్ధం మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ ఘటన విరుద్ధంగా ఉంది. వెంటనే దీనిపై చర్యలు తీసుకుని, ప్రజలకు నీటిని సక్రమంగా అందించేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

లేబర్‌కార్డు ఉపయోగాలపై అవగాహన



నవతెలంగాణ - ధరూర్

కేటీదొడ్డి మండల కేంద్రంలోని వెంకటాపురం గ్రామంలో శుక్రవారం భవన నిర్మాణ సహాయ కార్మిక అధికారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు ఉపయోగాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాలకు చెందిన కార్మికులు ప్రతి ఒక్కరూ లేబర్ కార్డు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని కార్డు పొందాలని అయన పేర్కొన్నారు. అసంఘటిత, కార్మిక రంగాలలో పనిచేసే కార్మికులకు ఆపద సమయంలో అక్కున చేర్చుకునేది లేబర్ కార్డు ఈ కార్డు అన్ని రకాలుగా కార్మికులకు ప్రయోజనాలు చేకూర్చుతుంది అని తెలియజేసారు.లేబర్ కార్డు కలిగిన కార్మికులు సహజ మరణం చెందితే రూ.లక్ష 30 వేల ఇన్సూరెన్స్ వస్తుందని, అదే విధంగా ప్రమాదవశాత్తు పనిచేస్తున్న క్రమంలో మరణిస్తే ఆరు లక్షల ఇన్సూరెన్స్ వస్తుందన్నారు. ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు ఉంటే ఒక్కొక్కరికీ వివాహ ఖర్చుల నిమిత్తం రూ.30 వేలు ప్రభుత్వం వారి తరఫున బ్యాంకులో డిపాజిట్ చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేసుకోవడానికి కూడా ఉపయోగ పడుతుందని తెలిపారు. ఇంకా ఒక్క మాటలో చెప్పాలంటే కార్మికుల కోసం రక్షణగా ఉండేదే ఈ లేబర్ కార్డు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సహాయకుడు మోహిను పాషా,మాజీ సర్పంచ్ ఆంజనేయులు, భవన నిర్మాణ కార్మికులు రంగస్వామి, రవి తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి పరామర్శ..



నవతెలంగాణ - వెల్దండ

మండలంలోని చెరుకూరు గ్రామానికి చెందిన శంకర్ జి ఇటీవల మృతి చెందారు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని గ్రామ మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ నరసింహ ముదిరాజ్ లు పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట మైసయ్య, చెన్నారం సత్యం, ఎండీ. అలీలుద్దీన్, లాలయ్య, రామరాజు, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
ఉమ్మడి మహబూబ్‌నగర్
శనివారం | ఫిబ్రవరి 08, 2025 | www.navatelangana.com

క్రీడాకారులకు క్రీడా సామాగ్రి, గ్రౌండ్ లైట్లు అందజేత



నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామ క్రీడాకారులకు గ్రామానికి చెందిన యువ నాయకులు మొక్తాల రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ యువతకు కావలసిన ఫిజికల్ ఫిట్నెస్‌కు అవసరమైన క్రికెట్, వాలీ బాల్ కిట్, గ్రౌండ్‌లో ఏర్పాటు చేసే 3 ఎల్ఈడి లైట్లు అందజేశారు. గ్రామ క్రీడాకారులకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటూ వారి క్రీడాభి వృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రధానంగా గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు తమ వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ సందర్భంగా కిట్లు అందజేసిన మొక్తాల రమేష్‌ను క్రీడాకారులు సేవ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాబా, టిల్లు, శివరాజ్, శ్రీశైలం, అశోక్, ఆంజనేయులు, అనిఫ్, సికిందర్, రమేష్, సిద్దు క్రీడా కారులు, యువకులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్ర వారం మండలంలోని అప్పాజీపల్లి, తిమ్మాజీపేట, చేగుంట, గ్రామాల లో పర్యటించారు. తిమ్మాజీపేట గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త కదిరే పాండు అమ్మపల్లి గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త సంక బాలరాజు కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చెక్కులను అందజేశారు. వీరందరూ బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తు మరణించడంతో వారికి పార్టీ ప్రమాద బీమా పథకం కింద ఒక్కొక్కరికి రూ.2లక్షల చెక్కులను మంజూరు చేయించి కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే మాజీ జడ్పీటీసీ రూపానందం మనవరాలు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీల మనుగడ పార్టీ కార్యకర్తల మీద ఆధార పడి ఉంటుందని, ఈ విషయం తెలిసిన బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పార్టీ కార్యకర్తలకు మిగతా ఏ పార్టీలకు లేని విధంగా భీమా సదుపాయం కల్పించారన్నారు. వారి ప్రీమియంని కూడా పార్టీ చెల్లించే విధంగా ఏర్పాట్లు చేశారన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్ట పర్చడంలో కార్యకర్తల పాత్ర క్రియా శీలకమైం దన్నారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు అండగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. పార్టీ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల కు వివరించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు పోరాటం చెయ్యాల న్నారు. గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వం పరంగా ఏ ఇబ్బందులు తలెత్తిన వారి తరుపున పోరాటం చేయాలని సూచించారు. వారి వెంట పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, వైసీపీ శ్రీనివాస్ యాదవ్, నాయకులు వేణుగోపాల్ గౌడ్, స్వామి, అయూబ్ ఖాన్, ప్రశాంత్, ఆఫ్సర్, రఫీక్, సైఫ్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం, మొలచింతలపల్లి గ్రామానికి చెందిన జనుంపల్లి వెంకటమ్మ గత కొన్ని రోజుల క్రింద అనారోగ్యంతో మరణిం చిన విషయం కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ తెలుసుకుని శుక్రవారం గ్రామంలోని వారు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మత్స్యకారుల సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా రమాబాయి జయంతి







నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని గిరిజన కళాశాల హాస్టల్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా రమాబాయి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బీఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కార్యదర్శి బి.దాస్ మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ గొప్ప త్యాగశీలి అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విదేశాల్లో చదువుతున్న సందర్భంలో తన నలుగురి బిడ్డలు ఒకరి తర్వాత ఒకరు మరణించిన బాబా సాహెబ్ అంబేద్కర్ చదువుకు ఆటంకం కలిగించలేదని కోట్లాది మంది బిడ్డల జీవితాల్లో వెలుగు నింపాలని పోరాటం కొనసాగిస్తున్న అంబేద్కర్‌కు ఎంతగానో సహకరించింది దని బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్ప చదువులు చదువు కోడానికి రమాబాయి ఎంతగానో సహకరించిందన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి వంశి, మధు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తాడూర్ : బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నాగర్‌కర్నూల్ బస్టాండ్ కూడలి వద్ద మాతా రమాబాయి అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహిం చారు.అనంతరం బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ పృథ్వీరాజ్, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ మాట్లాడుతూ బాబాసాహెబ్ డా.అంబేద్కర్ జీవిత పర్యంతం వెన్నుద న్నుగా నిలిచి, ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని, దేశ ప్రజలే తన కుటుంబంగా భావించి అసమాన త్యాగం చేసిన మహాతల్లి రమాబాయి కొనియాడారు.తన సొంత బిడ్డలు చనిపోతున్నా, చలించకుండా డా.అంబేద్కర్ ఉద్యమానికి పూర్తి తోడ్పాటు అందించిన మహా యోధురాలు మాతా రమాబాయి అని పొగిడారు. ఈ దేశ ప్రజల క్షేమం కోసం అనిర్వచనీయమైన ఎన్నో త్యాగాలు చేశారని, వాటిని మాటల్లో పేర్కొనలేమన్నారు. మాతా రమాబాయి త్యాగా న్ని భవిష్యత్తు తరాలకు అందించటానికి బీఎస్పీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు కళ్యాణ్, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు వంగూరి జయశంకర్, బీఎస్పీ అసెంబ్లీ కమిటీ ప్రధాన కార్యదర్శి మడుపు నాగేష్, అసెంబ్లీ కమిటీ కోశాధికారి భాస్కర్, తెల్కపల్లి మండల అధ్యక్షులు బాలనాగులు, అసెంబ్లీ కమిటీ నాయకులు శ్రీహర్ష ముదిరాజ్, బీఎస్పీ నాయకులు నాగరాజు, ఈశ్వర్, శ్రీను, రమేష్, సురేష్, బహుజన నాయకులు మ్యాతరి సత్యం పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ పీజీ బాయ్స్ హాస్టల్ ముందు శుక్రవారం రామాబాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు డి.శేఖర్ మాట్లాడుతూ తాను ఒక పూట తిని మరొక పూట వస్తువులుండి డబ్బులు కూడబెట్టి అంబేద్కర్ పై చదువుల కోసం ఇచ్చి మనం పుట్టుకన్న ముందే మన బతుకుల గురించి ఆలోచించిన త్యాగ మూర్తి మాత రామాబాయ్ అన్నారు. తన ప్రాణాలను తన బిడ్డల ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఈ భారత దేశ సమాజంలో కోట్లమంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపి తన జీవితాన్ని త్యాగం చేసిన తల్లి మాత రమా బాయి అంబేద్కర్ అన్నారు. వారి ఆశయాల కోసం పని చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో విద్యార్థి సంఘం విద్యార్థులు నితిన్, కిరణ్, సిద్ధు, అక్షిత, సోను, మనీష తదితరులు పాల్గొన్నారు.

మైలారం గుట్ట పై మైనింగ్ తవ్వకాలను నిలిపివేయాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ



నవతెలంగాణ-బల్మూరు

మండల పరిధిలోని మైలారం గుట్టపై మైనింగ్ తవ్వకాలను వెంటనే నిలిపి వేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని మైలారం గ్రామాన్ని ఆ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మైలారం గ్రామంలో మైనింగ్ తవ్వకాలను గ్రామసభ నిర్వహించకుండా తప్పుడు తీర్మానంతో మైనింగ్ తవ్వకాలు చేపట్టడం సరైన విధానం కాదని ఉమ్మడి గ్రామం పంచాయతీ ఉన్న పుడు తీర్మానం జరిగిందని, అనంతవరం గ్రామంలో గ్రామసభ నిర్వహిస్తే మైనింగ్ జరిగేది మైలారం గ్రామంలో కదా నష్టపోయేది, అందుకు తప్పుడు విధానాలతో మైనిం గ్ పనులు చేపట్టడం సరైన విధానం కాదన్నారు. దాదాపుగా నాలుగు గ్రామాల పశువులు మేకలు గేదెలు కుపశుగ్రాసం మేపడానికి అనువుగా ఉన్నది. ప్రజలు జీవించ డానికి కట్టెలు పండ్లు పలహాలను ఉపయోగించుకోవడానికి సకలవసతులు ఉన్నాయి. కానీ మైనింగ్ కొరకు జరుగుతున్నబ్లాస్టింగ్‌తో గ్రామంలోని ప్రజలను భయభ్రాంతులకు గురి అవుతున్నారు. మైలారం గుట్టపైకి పశువులను మేపడానికి వెళితే రానివ్వడం లేదు, ఇప్పటికైనా మైలారం గ్రామ దగ్గరమైనింగ్ తవ్వకాలనుంఆపాలని మైనింగ్ తవ్వకాలకు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని అధికారులను కోరారు. ఈ విషయంపై ప్రజాప్రతి తులను ఉన్నతాధికారులను కలిసి గ్రామంలో జరుగుతున్న నష్టాన్ని వారు తెలియజేసి తవ్వకాలను నిలుపుదల చేయడానికి కృషి చేస్తామని తెలియజేసినరూ మైలారం గ్రామ ప్రజలకు అండగా ఉంటామన్నారు. మైలారం గ్రామ ప్రజల ఇళ్లకు నష్టం జరుగు మైనింగ్ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికై నా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు స్పందించి మైలారం గ్రామాన్ని రక్షించాలని ఎం.బాల నరసింహ డిమాండ్ చేశారు. మైనింగ్ నిలుపేయించ డానికి సీపీఐ ప్రజల పక్షాన ఉండి పోరాట నిర్వహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, కే.కేశవులు గౌడు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి.నరసింహ, జిల్లా నాయకులు తిరుమల, గోపాలు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, డాక్టర్ శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, జిల్లా సమితి సభ్యులు పులిజాల పరశురాములు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్, నాయకులు గాదె, పరంధాములు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశముల శివకృష్ణ, మైలారం గ్రామ ప్రజలు నరేందర్ గౌడ్, దేవ స్వామి, శివ, అనిల్, పెద్ద లింగయ్య గౌడ్, బక్కమ్మ, చంద్రమౌళి, హరీష్, గుడివెల్లి శేఖర్, పెళ్లి కంటి పర్వతాలుతదితరులున్నారు.

వేద మంత్రోచ్చరణలతో విగ్రహాలకు కర్మాంగ స్నపనం



నవతెలంగాణ-బిజినేపల్లి

లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాణ ప్రతిష్ట పురస్కరించుకొని దేవతా విగ్రహా లకు కర్మాంగ స్నపనం, జలాధివాసం అభిషేకాలను పురోహితుల వేద మంత్రోచ్చ రణలతో వైభవంగా చేపట్టారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం నంది వడ్డేమాన్ గ్రామంలో పురాతన లక్ష్మీ చెన్నకేశవ ఆలయ పునః ప్రతిష్టా మహోత్సవం మూడవ రోజు శుక్రవారం ఉదయం ద్వారతోరణ ధ్వజకుంబారాదన, ప్రాతరాదన, బాలభోగ నివేదన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం కర్మాంగ స్నపనం, జలాదివాసం వంటి అభిషేకాలు ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు తిప్పిరెడ్డి నంద కిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు కన్నుల పండుగా నిర్వహిం చారు. ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి ప్రతి రోజు వేలాదిగా వస్తున్న భక్తులందరి తిప్పిరెడ్డి దామోదర్ రెడ్డి, సుగుణమ్మ దంపతులు, గంగుల విజయభాస్కర్ రెడ్డి, గీతారెడ్డి (యూఎస్ఏ) దంపతులు, తిప్పిరెడ్డి లక్ష్మిదేవమ్మ, కుమారుడు తిప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అరుణా రెడ్డి (యూఎస్ఏ), కొండారెడ్డి నిర్మలమ్మ, కొడుకు కొండారెడ్డి కిరణ్ రెడ్డి, స్వేతా రెడ్డి దంపతులు, గుగ్గిల జగన్, శ్రావణి దంపతులు, తిప్పిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, చందన దంపతులు, చెరుకు కుమార స్వామి, సువర్ణ లక్ష్మి దంపతులు, తిప్పిరెడ్డి రాంచంద్రారెడ్డి, నిరంజనీదేవి(యూఎస్ఏ) ఉచిత అన్నదా నం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఆలయ ప్రాం గణంలో మహి ళలు బతుకమ్మ, కోలాటాలు, భజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. పూజ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు అవుల రాములు, కృష్ణాచారి, కడారి వెంకటయ్య, శంకర్, వెంకటేశ్వర్లు, కురుమయ్య, భూపతి సాగరులున్నారు.